ఈనాడు
కడప
ఆదివారం 27 ఆగస్టు 2017 16 పేజీలు

EENADU THE Ee WAY CLASSIFIEDS
11వ పేజీలో

నేటి నుంచి వినాయక నిమజ్జనం 2లో



ఎన్జీవో కాలనీలో

మంగళ మూర్తి.. పండగ దీప్తి

లోక శుభకరుడు.. విఘ్న వినాయకుడి చవితి ఉత్సవాలు జిల్లాలో వైభవంగా జరిగాయి. పండగ సందర్భంగా ఏ వీధి చూసినా విద్యుద్దీపకాంతులీనుతోంది. వేదికలపై కొలువుదీరిన పార్వతీ తనయుడు భక్తులకు దివ్యదర్శన భాగ్యం కలిగించారు. జిల్లా కేంద్రంలో ఎన్జీవో కాలనీ, హౌసింగ్‌బోర్డు, చిన్నచౌకు ఆంజనేయ స్వామి ప్రాంగణాల వద్ద భారీ వేదికలపై కొలువు దీరిన స్వాములు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆదివారం పార్వతీ పుత్రున్ని గంగమ్మ చెంతకు చేర్చే నిమజ్జనం ప్రారంభం కానుంది. ఈసారి పర్యావరణ సహిత వినాయకుడిని పూజించడానికి ఎక్కువ మంది మొగ్గు చూపారు.

వరుణుడు కురవంగ.. ఉప్పొంగె గంగ

ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద జలం పరుగులు



కరవు సీమకు కాస్త దాహం తీరింది. అదును పోయాకైనా పదునైంది. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు జలవనరులు కళకళలాడుతున్నాయి. బాహుదా, కుందూ, పెన్నా నదుల్లో వర్షపునీరు పరుగులు పెడుతోంది. ఆదినిమ్మాయపల్లె ఆనకట్ట వద్ద శనివారం 45 వేల క్యూసెక్కుల నీటిప్రవాహం ఉంది. నీటి మట్టం ll అడుగులకు చేరింది. ఆనకట్టవద్ద ఆదివారం గణేష్ నిమజ్జనం నిర్వహించనున్నారు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఇక్కడ పెద్ద ప్రాజెక్టు కట్టాలనే డిమాండ్ ఎప్పటి నుంచే ఉంది. నిర్మాణం జరగక నీరంతా వృథాగా కిందికి పోతోంది. -న్యూస్‌టుడే, వల్లూరు

జై గణేషా.. పర్యావరణ హితైషా !! 3లో
మంటగలిసిన మాతృత్వం 11లో
ఇద్దరిని బలికొన్న నిద్రమత్తు 15లో

తెలుగు వెలుగు
పల్లెపై అలుగు

- బస్సుల్లేక ఆటోలను ఆశ్రయిస్తున్న గ్రామీణులు
- ఏడాదిలో 48 సర్వీసులు నిలిపివేత
- ఆదాయం రాలేదని సర్వీసుల నిలిపివేత



తెలుగు-వెలుగు బస్సు వద్ద కిక్కిరిసిన విద్యార్థులు

చిన్నచౌకు (కడప), న్యూస్‌టుడే

ఏపీఎస్ ఆర్టీసీ ప్రజా రవాణా వ్యవస్థ.. లాభనష్టాలతో పని లేదు. జనానికి మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించడమే ధ్యేయం. ప్రస్తుతం నష్టాలొస్తున్నాయని బస్సు సర్వీసులను నిలిపి వేస్తే ప్రజల ఇబ్బందులు ఎలా ఉంటాయో కడప జిల్లాను పరిశీలిస్తే తెలుస్తుంది. పల్లెలకు వెళ్లాల్సిన తెలుగు వెలుగు బస్సులు రద్దు చేయడంతో గత్యంతరం లేక ఆటోలను ఆశ్రయిస్తున్నారు. విద్యార్థులైతే ఉదయం ఇంటి నుంచి బయలుదేరి తిరిగి ఇంటికి చేరుకోవడానికి రాత్రి అవుతోంది. నిజాం కాలం నాటి నుంచి నేటి వరకు ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్న ఆర్టీసీపై ఇలాంటి చర్యలతో ప్రజల అభిమానం తగ్గుతోంది. గిన్నీస్ పుస్తకంలో పేరు దక్కించుకున్న ఆర్టీసీ ఇప్పటికీ పలు గ్రామాలకు వెళ్లడం లేదు. అక్కడి వారు ఆటోలు, జీపులు, ఇతరత్రా వాహనాలను ఆశ్రయిస్తున్నారు. పాస్‌లు తీసుకున్నా బస్సులు రావడం లేదని విద్యార్థులు ఆందోళనలకు దిగుతున్నారు.

- జిల్లాలో గత ఏడాది ఆగస్టు నుంచి ఈ ఏడాది ఆగస్టు వరకు సుమారు 48 బస్సు సర్వీసులను రద్దు చేసినట్లు కార్మికవర్గ నాయకులు చెబుతున్నారు. ముఖ్యంగా తెలుగు-వెలుగు బస్సులు ఇప్పటికీ కొన్ని గ్రామాల ముఖాలు చూడలేదు.
- గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాల్సిన తెలుగు-వెలుగు బస్సులు వారికి కష్టాలనే మిగులుస్తున్నాయి. ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు రోజుకు ఇన్ని ట్రిప్పులు అని నడిపేవారు. క్రమంగా అవి కనుమరుగు కావడంతో పల్లెలకు ఆర్టీసీ సేవలు దూరమవుతున్నాయి.
- జిల్లా వ్యాప్తంగా ఎనిమిది డిపోల పరిధిలో 51 మండలాలున్నాయి. లక్షల మంది జనాభా ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 564 ఆర్టీసీ బస్సులు, 294 ఆర్టీసీ అద్దె బస్సులున్నాయి. మొత్తం సుమారు 858 బస్సులున్నాయి. వీటిలో సగానికి తెలుగు-వెలుగు బస్సులున్నాయి. చెప్పుకునేందుకు సగం బస్సులున్నాయో తప్పా వాటిన్నింటినీ పంపడం లేదు. దీంతో

(మిగతా 7లో)

అక్రమాలకు ఆన్‌లైన్

అట్లూరులో అప్పనంగా భూపందేరం

భార్యాభర్తలకు 17 ఎకరాలు ధారాదత్తం



పునరావాస కాలనీ కోసం కేటాయించిన కొండూరు గ్రామపొలం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే

అట్లూరు మండలంలోని ప్రభుత్వ భూములకు ఆన్‌లైన్‌లో రెక్కలు వచ్చాయి. ప్రభుత్వ భూములన్నీ కంప్యూటరీకరణ కావడం వివాదాస్పదంగా మారింది. పూర్వపు పట్టాలు, కోర్టులో ఉన్న భూవివాదాలు.. రెవెన్యూ కోర్టులో ఉన్న భూమి.. అదీ ఇది కాదు అన్నింటిలో కంప్యూటర్ తన పని తాను చేసుకుని పోయినట్లు ఆన్‌లైన్‌లోకి ఎక్కాయి. గండికోట పరిహారానికి రెక్కలు వచ్చినట్లుగానే ఇక్కడ కూడా ఆన్‌లైన్‌లోనే అన్నీ జరిగిపోతున్నాయి. కోట్లాది రూపాయల విలువ చేసే భూమి ఆన్‌లైన్ మాయలో పడిపోవడంతో సోమశిల ముంపు పునరావాసుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. పాత దస్త్రాల్లో ప్రభుత్వ భూమిగా ఉన్నప్పటికీ ఆన్‌లైన్‌లో ఇతరుల పేర్లతో ఉండటం ప్రస్తావనార్హం.

- అట్లూరు మండలంలోని మాడపూరు గ్రామ పొలంలో బద్వేలు మండలానికి చెందిన భార్యా భర్తలకు ఏకంగా 17 ఎకరాల ప్రభుత్వ భూమిని ఓ అధికారి ధారదత్తం చేశారు. సర్వేనంబర్ 150/1లో 2.27 ఎకరాలు, 150/2లో ఐదెకరాలు భార్య పేరుతోనూ, 923/2లో 5.20 ఎకరాలు, 923/4లో 4.50 ఎకరాలు భర్త పేరుతో ప్రభుత్వ భూములను ఎలాంటి ఆధారాలు, అనుమతుల్లేకుండా ఆన్‌లైన్ చేశారు. ఒకే గ్రామ పొలంలో భార్యా భర్తలిద్దరికీ ఆన్‌లైన్ చేయడం ప్రస్తావనార్హం. అదే గ్రామ పొలంలో సర్వే నంబరు 1002/1లో ఐదెకరాల ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తికి, 1006/1లో 4.37 ఎకరాలు అదే గ్రామానికి చెందిన ఆన్‌లైన్లో అప్పగించారు. సర్వే నంబరు 67/1లో

(మిగతా 7లో)

ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని దూరవిద్య కేంద్రం మే నెలలో నిర్వహించిన ఎల్ఎల్ఎం ఫలితాలు విడుదలయ్యాయి. మార్కులు జాబితా, ఇతర వివరాలను దూరవిద్య కేంద్రం అంతర్జాలంలో ఉంచినట్లు ఉపరిజిస్ట్రార్ భవనం ఆంజనేయరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పునర్ మూల్యాంకన కోసం ఒక్కో పేపరుకు రూ.960 సెప్టెంబరు ఏడో తేదీలోపు చెల్లించాలని సూచించారు.

29న కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయుల నిరసన దీక్ష

కడప విద్య, న్యూస్‌టుడే : సీపీఎస్ పద్ధతి రద్దు చేసే వరకూ పోరాటం కొనసాగిస్తామని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరామయ్య పేర్కొన్నారు. అందులో భాగంగా ఈ నెల 29వ తేదీన ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేయనున్నామని తెలిపారు. ఉపాధ్యాయులందరూ దీక్షకు తరలి రావాలని పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రాజారెడ్డి వీధిలోని వీవీఆర్ ఎస్టీయూ భవన్‌లో సీపీఎస్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరామయ్య మాట్లాడుతూ.. నిరంతరం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సర్వీసు పింఛను, కుటుంబ పింఛను, పీఎఫ్ సౌకర్యం ఒక్కవేటుతో రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు నిరాశ కలిగించారన్నారు. రాష్ట్రంలో 94 వేల మంది ఉపాధ్యాయులు, 70 వేల మంది ఉద్యోగులు సీపీఎస్ పథకంలో ఉన్నారన్నారు. వారు చెల్లించే వేల కోట్ల రూపాయలు షేర్ మార్కెట్ ఉద్ధానపతనాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సురేష్‌బాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రఘునాథరెడ్డి, ఇలియాస్‌బాషా, జిల్లా ఆర్థిక కార్యదర్శి బాల గంగిరెడ్డి, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ రవిశంకర్‌రెడ్డి, జిల్లా నాయకులు హైదర్‌అలీ, శంకరయ్య, సీపీఎస్ నగర కన్వీనర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరామయ్య

నేటి నుంచి వినాయక నిమజ్జనం

- జిల్లావ్యాప్తంగా 3103 విగ్రహాలు
- భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు
- గజ ఈతగాళ్లు సిద్ధం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఈ ఏడాది 3,103 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. అందులో మూడో రోజు ఆదివారం అత్యధికంగా 2180 విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం ఏర్పాట్లు చేశారు. ఆయా పోలీసు సబ్ డివిజన్ల పరిధిలో ఎక్కడైతే నిమజ్జనం చేసేందుకు అనుకూలమైన ప్రాంతాలు ఉన్నాయో అక్కడ నిమజ్జనం చేస్తున్నారు. ఇది వరకు పోలీసు, రెవెన్యూ అధికారులు వెళ్లి నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ భద్రత చర్యలు తీసుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు, క్రేన్లు, విద్యుత్తు దీపాలు, గజ ఈతగాళ్లను, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులను సిద్ధం చేశారు. సగానికి పైగా వినాయక విగ్రహాలన్నీ ఆదివారమే నిమజ్జనం చేస్తుండడంతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లావ్యాప్తంగా పికెటింగ్‌లు ఏర్పాటు చేశారు. ఆయా ఠాణాల పరిధిలో పోలీసులచే బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి వినాయక విగ్రహాలు నిమజ్జనానికి బయలుదేరుతాయి. కడపలో దేవునికడప చెరువు, కృష్ణాకాల్వ, చెన్నూరు, మాచుపల్లె వద్ద ఉన్న పెన్నానది, ఆదినిమ్మాయపల్లె డ్యాం, తదితర ప్రాంతాల్లో నిమజ్జనం చేయనున్నారు. రెండు రోజుల పాటు భారీగా వర్షం కురవడంతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నీటితో నిండిపోయాయి. కావున వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పరిస్థితి సులువుగా మారింది.

సబ్ డివిజన్ల వారీగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు

సబ్ డివిజన్	విగ్రహాలు
కడప	673
పులివెందుల	502
ప్రొద్దుటూరు	382
జమ్మలమడుగు	543
రాజంపేట	490
మైదుకూరు	513

★ జిల్లావ్యాప్తంగా పండుగ రోజే నాలుగు విగ్రహాలు, రెండో రోజు 105, మూడో రోజు (ఆదివారం) 2,180, నాలుగో రోజు 174, ఐదో రోజు 406, ఆరో రోజు 75, ఏడో రోజు 138, ఎనిమిదో రోజు 8, తొమ్మిదో రోజు 7, పదో రోజు 2, పదకొండు రోజు 4 విగ్రహాలు చొప్పున నిమజ్జనం చేయనున్నారు. ఆరు సబ్ డివిజన్ల పరిధిలో కడప డివిజన్‌లో అత్యధికంగా 673 విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిలో సగానికి పైగా ఆదివారం నిమజ్జనం చేస్తారు.

నిమజ్జనం సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు

★ నిమజ్జనం చేసే రోజు ఊరేగింపునకు ఉపయోగించే వాహనాలకు ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. వాహనాల తనిఖీ అయిపోయిన తరువాత ఊరేగింపు ప్రారంభించాలి. నిమజ్జనానికి చిన్న పిల్లలను తీసుకుని రాకూడదు. ఈత వచ్చిన వారే మాత్రమే నిమజ్జనానికి వెళ్లాలి. నిమజ్జనం వద్ద సంబంధిత వ్యక్తులుంటారు. వారు మాత్రమే వినాయక విగ్రహాలను నీటిలోకి తీసుకెళ్తారు. ఇతరులెవరూ నీటిలోకి వెళ్లరాదు. పెద్ద పెద్ద వినాయక విగ్రహాలైతే విద్యుత్తు తీగలకు తగలకుండా ఉత్సవ కమిటీ వారు చర్యలు తీసుకోవాలి.

★ ఊరేగింపుగా వెళ్లేటప్పుడు ఇతరులపై, వాహనదారులపై రంగులు చల్లటం చేయరాదు. ప్రార్థన మందిరాలు, మసీదులున్న చోట వాయిద్యాలు వాయించరాదు. ఊరేగింపునకు వెళ్లే వాహన డ్రైవర్ లైసెన్సు కలిగి ఉండాలి. మద్యం సేవించరాదు. అలానే నిమజ్జనానికి వెళ్లే వారెవ్వరు మద్యం సేవించరాదు. ఏ రోడ్డు వెంబడి ఊరేగింపుగా వెళ్తున్నారో పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఊరేగింపుగా వెళ్లే దారిలో ఉన్న మద్యం దుకాణాలను మూసి వేయాలి. రాత్రి పొద్దుపోయే లోపు విగ్రహాలను నిమజ్జనం చేసేయాలి. నిమజ్జనం వద్ద పోలీసుల సలహాలు, సూచనలు పాటించాలి. పోలీసులు నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జనం చేయాలి. ఊరేగింపు వెంబడి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. గతంలో నిమజ్జనం సమయంలో నీటిలోకి దిగిన వారిలో కొంతమంది విగ్రహాల కింద పడి మృతి చెందిన దాఖలాలున్నాయి, కావున నిమజ్జనం చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. వాహనాల్లో ఊరేగింపుగా వెళ్లేటప్పుడు నిబంధనలు పాటించాలి.


వినాయక విగ్రహం

మేకల దొంగల అరెస్టు

చిట్వేలి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని నెల్లూరు జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు సమీపంలో శుక్రవారం సాయంత్రం ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై డాక్టర్ నాయక్ తెలిపారు. వీరివద్ద నుంచి 16 జీవాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ముందస్తు సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్నామని పోలీసుసిబ్బందిని చూసి అక్కడ నుంచి ఇద్దరు వ్యక్తులు పారిపోతుండగా వారిని వెంటాడి పట్టుకున్నామన్నారు. వారిని విచారించగా రైల్వేకోడూరు మండలం రెడ్డివారిపల్లెకు చెందిన మద్దూరు పురుషోత్తం(27), గురకల పోలయ్య (24)గా గుర్తించామన్నారు. చెర్లోపల్లె హరిజనవాడ, తిమ్మాయపాళెం ఎస్టీ కాలనీల్లో గొర్రెలను, మేకలను దొంగతనం చేసి గూడూరు సంతకు తరలించేందుకు వారు వాహనం కోసం ఎదురుచూస్తున్నట్లు నిందితులు అంగీకరించామన్నారు. చెర్లోపల్లెకు చెందిన దూరి చిన్న రంగయ్య, తిమ్మాయపాళెంకు చెందిన శంకరయ్యలు తమ జీవాలను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈనెల 22న కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసు విషయమై దర్యాప్తు కొనసాగుతుండగా దొంగల ఆచూకీ తెలుసుకున్నామని, వీరిని రాజంపేట కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు.


మేకల దొంగలతో ఎస్సై, ఏఎస్సై, సిబ్బంది

గోడకూలి బాలిక మృతి


మరొకరికి స్వల్ప గాయాలు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలో కురుస్తున్న వర్షాలకు నివాస ప్రాంతాల మధ్య శుక్రవారం ఇంటి గోడ కూలడంతో నాలుగేళ్ల బాలిక మృతి చెందింది. పట్టణంలోని కొత్తపేటలో ఉన్న ప్రభాకర్ సీడ్స్ కేంద్రం వెనుక భాగంలో ఉన్న నివాస గృహంలో నూర్‌బాషా, అతని కుటుంబికులు నిద్రిస్తున్న సమయంలో పిడుగు పాటులాంటి శబ్ధం రావడంతో గోడ ఒక్కసారిగా కూలిపోయిందని బాధితులు వాపోయారు. అదే సమయంలో ఇంటిలో నిద్రిస్తున్న రజియా(4) అనే బాలికపై పడి మృతి చెందినట్లు కుటుంబికులు తెలిపారు. ఈ ప్రమాదంలో బాలిక తాతయ్య నూర్‌బాషా స్వల్పంగా గాయపడ్డారు. గోడ బయటి ప్రాంతానికి పడడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇంటిలో నిద్రిస్తున్న మరికొందరికి ప్రాణాపాయం తప్పిందని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రమాద స్థలాన్ని పురపాలిక అధికారులు, తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు, చమర్తి జగన్‌మోహన్‌రాజు పరిశీలించారు. వర్షాలకు గోడ దెబ్బతినడంతో పాటు పిడుగు పాటు శబ్దానికి కూలిపోయి ఉంటుందని కమిషనర్ బి.ప్రసాద్‌రాజు పేర్కొన్నారు.


గోడకూలి మృతి చెందిన రజియా

హడేకర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి: కాంగ్రెస్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: సేవాదళ్ వ్యవస్థాపకుడు డాక్టర్ నారాయణ సుబ్బారావు హడేకర్‌ను అందరు ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నజీర్ అహ్మద్ అన్నారు. హడేకర్ వర్ధంతిని పురస్కరించుకుని ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హడేకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. . 1924న ఆయన మొదటసారిగా హిందుస్థాన్ సేవాదళ్ మండల్‌ను స్థాపించారన్నారు. అనంతరం 1931లో సదరు సేవాదళ్‌ను కాంగ్రెస్ సేవాదళ్‌గా మార్చారని అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఆయన పేరుతో భారత ప్రభుత్వం పోస్టల్ స్టాంపును విడుదల చేసిందని తెలిపారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు చార్లెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తార్, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మహిళా సేవాదళ్ విభాగం అధ్యక్షురాలు గౌసియా, మైనార్టీ విభాగం అధ్యక్షుడు విజయభాస్కర్, ముస్లీం విభాగ అధ్యక్షుడు చాన్‌అలి, తదితరులు పాల్గొన్నారు.


ఇందిరాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు

మదర్ థెరిసా జయంతి

మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ మహిళా సేవాదళ్ విభాగం అధ్యక్షురాలు గౌసియా ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చార్లెస్, నాగమునిరెడ్డి, విజయభాస్కర్, సురేష్, పాల్గొన్నారు.

మామపై కత్తితో అల్లుడు దాడి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : చింతకొమ్మదిన్నె మండలంలోని కొలుములపల్లె పంచాయతీ పరిధిలోని లక్కిరెడ్డిపల్లె గ్రామంలో గురువారం రాత్రి పిల్లనిచ్చిన మామపై అల్లుడు కత్తితో దాడి చేసి గాయపర్చాడు. గ్రామంలోని అల్లాబకాష్ తన కుమార్తె షేక్ భానును అదే గ్రామానికి చెందిన ఖాదర్‌బాషాకు ఆరు సంవత్సరాల కిందట ఇచ్చి వివాహం చేశాడు. భానును రోజూ వేధిస్తుండటంతో తండ్రి వెళ్లి ఎందుకు తన కుమార్తెను వేధిస్తున్నావని అడిగారు. ఆరేళ్లు అయినా మీ కుమార్తెకు పిల్లలు పుట్టలేదని చెప్పగా మామ ఆగ్రహించాడు. దీంతో గొడవ పెరిగి ఖాదర్ బాషా కత్తితో మామపై దాడి చేసి గాయపర్చాడు. గాయపడిన అల్లాబకాష్‌ను చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

నా మాటలను వక్రీకరించారు

మంత్రి ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే : దళితుల గురించి మంచి మాటలు చెప్పా. దళాధిపతులుగా మారాలని సూచించా. నా మాటలు కొందరు వక్రీకరించారు. నా దృష్టిలో కులం శుభ్రత, మతం మానవత్వం. 40 శాతం జబ్బులు శుభ్రత పాటించకపోవడం వల్లే వస్తున్నాయి అని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. కడప జిల్లా జమ్మలమడుగు మండలం గూడెంచెరువు గ్రామం రాజీవ్‌నగర్ కాలనీలో నిర్మిస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్‌నగర్ గృహ సముదాయానికి శనివారం ఆయన హాజరై భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చాలా ప్రాంతాల్లో పనుల కోసం నాయకుల చుట్టూ ప్రజలు తిరుగుతున్నారు. ఇక్కడ మాత్రం ప్రజల చుట్టూ నాయకులు తిరుగుతూ అభివృద్ధిలో సహకరించాలని కోరుతున్నామన్నారు. పులివెందుల, ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప తదితర ప్రాంతాల్లో కంటే జమ్మలమడుగు నగర పంచాయతీలో తాగునీటి సౌకర్యం మెరుగ్గా ఉందన్నారు. రూ.68 కోట్లతో పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ బాగుచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఇలాంటి సమావేశాల్లో మహిళలు ముందుకొచ్చి తమ ఆలోచనలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నిర్మాణం పూర్తైతే జూబ్లీహిల్స్‌గా పేరు పెట్టాలని అధికారులకు సూచించారు. ఇంటికో నాలుగు రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. 1145 ఇళ్లకు ఇప్పటివరకు 512 మంది మాత్రమే దరఖాస్తులతో ముందుకు వచ్చారని మిగతా ఇళ్లు కూడా పూర్తి చేసే బాధ్యత అధికారులు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఛైర్‌పర్సన్ తులసమ్మ కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లక్ష్మీరాజ్యం, తాతిరెడ్డి సూర్యానారాయణరెడ్డి, డీఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఆదినారాయణరెడ్డి

అంతర్జాలంలో సీనియారిటీ జాబితా

కడప విద్య, న్యూస్‌టుడే: జిల్లాలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన జనరల్, ఉర్దూ సీనియారిటీ జాబితాను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. కేపీడీపీపీఏడీఈవో. ఐఎన్ అంతర్జాలంలో ఉంచామని జిల్లా విద్యాశాఖాధికారి శైలజ ప్రకటనలో పేర్కొన్నారు. జాబితాలోని వ్యాయామ ఉపాధ్యాయులలో పదో తరగతిలోగానీ ఇంటర్మీడియట్, డిగ్రీలలో ఏదేని ఒక సబ్జెక్టుగా ఉర్దూ చదివి ఉంటే అలాంటి అర్హత కలిగిన వ్యాయామ ఉపాధ్యాయులు, ఉర్దూ సీనియారిటీ జాబితాలోని వారు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, సర్వీసు రిజిష్టర్లతో ఈ నెల 30వ తేదీ ఉదయం 10 గంటలకు డీఈవో కార్యాలయంలో హాజరు కావాలని తెలిపారు.

జై గణేషా.. పర్యావరణ హితైషా!!

ఘనంగా వినాయక చవితి

పర్యావరణ హితమే తమ అభిమతమని చిన్నారులు చాటి చెప్పారు. 'పర్యావరణ గణపతి. . పాహిమాం' అంటూ ఈనాడు పిలుపునందుకుని జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన బాలలు స్పందించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన గణపతితో వేడుకలు చేసి నిమజ్జనం చేసిన తర్వాత అవి నీటిలో కరగక ఏడాది మొత్తం అలాగే ఉంటున్నాయని.. దీని వల్ల పండుగకు అర్థం లేకుండా పోతోందని పలువురు చిన్నారులు తాము గీసిన చిత్రాల ద్వారా తెలియజెప్పారు. నీటిలో కరిగిపోయే గణపతే పర్యావరణ దళపతిగా అందరూ గుర్తించాలని అదే తాము చేసి చూపించామని తెలియజెప్పారు. జిల్లావ్యాప్తంగా చిత్రాల ద్వారా, బొమ్మల ద్వారా పర్యావరణ ప్రేమికుడిగా వినాయకుడిని ఆవిష్కరించారు. ఆ చిత్రాలే ఇవి.




జి.ఆదర్స్, బార్గవి, కడప



కె గంగాధర్, పెద్దగురువలూరు గ్రామం, చాపాడు మండలం, కడప.



సుప్రభశ్రీ చేతన, 8వ తరగతి, కడప.



వెంకటశ్రీ సుభాష్, 10వ తరగతి, కడప



లాస్య, 1వ తరగతి, మైదుకూరు.



షణ్ముఖ, 2వ తరగతి, మైదుకూరు



జి.వంశీకృష్ణ, 7వ తరగతి, ప్రొద్దుటూరు



రాకేష్, వేంపల్లె



వై సుబ్రమణ్యం, 6వ తరగతి, ఒంటిమిట్ట




వై. లోకేశ్వరి, ఒంటిమిట్ట.


ప్రజ్వల్ సాయికుమార్, కడప.



ఎన్.సాయిపల్లవి, కడప



ఎన్.తేజస్విని, కడప

'ఘన'పతి రూపం.. దివ్యసందేశం

ఒక్కో అంశంలో ఒక్కో ప్రత్యేకత ● ఆదర్శంగా తీసుకుంటే భవితకు మేలు

యోవేవి (కడప), న్యూస్‌టుడే : పార్వతీ తనయుడైన గణేశుడు సర్వగణాలకు అధిపతి. వినాయకుడిని జగన్మాత స్వయంగా రూపకల్పన చేసింది. గణనాథుడిలోని ప్రతి అవయవం మానవాళికి దివ్య సందేశాన్నిస్తుంది. చూడగానే ఆకట్టుకునే సుందర రూపం వెనుక అనంతమైన అంతరార్థం ఇమిడి ఉంది. వినాయక చవితిని పురస్కరించుకొని ఆ ప్రత్యేకతల గురించి తెలుసుకుందాం.

వినాయకుడి అవతారాలు, వాహనాలు

అవతారం	వాహనం
1. వక్రతుండుడి అవతారం	సింహం
2. వికట అవతారం	నెమలి
3. విఘ్నరాజు అవతారం	శేషువు
4. వినాయకుడు అవతారం	ఎలుక

(7వ శతాబ్దం నుంచి మధ్య, పశ్చిమ భారతదేశంలో వచ్చిన శిల్పాలకు ఎలుకను వాహనంగా చూపడం మొదలైంది)

పెద్ద తల : మనిషిని ఉన్నత స్థానంలో నిలిపేది అతని ఆలోచనలే. అంటే ఉన్నతమైన ఆలోచనలతో ముందుకు సాగాలని వినాయకుడి పెద్ద తల చెబుతుంది. ఉన్నత ఆలోచనలే మనిషిని ఉన్నత స్థానాలకు చేరుస్తాయి.

పెద్ద చెవులు : ఎక్కువ మాట్లాడటానికి కాకుండా ఇతరులు చెప్పేవి వినడంలోనే శ్రద్ధ చూపాలని తెలియజెబుతాయి. ఎక్కువగా వినమనే దీని ప్రధాన ఉద్దేశం. విద్యార్థులకేగాక అన్ని వయసుల వారికి ఇది వర్తిస్తుంది. పెద్దలు చెప్పే మాటలు, తరగతుల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా ఆలకించచాలని చెబుతుంది.

చిన్న నోరు : చెవులు ఎక్కువ వినమంటే, నోరు తక్కువ మాట్లాడమని చెబుతుంది. అనవసర వాగాడంబరాన్ని నిరోధించుకోవడం ద్వారా వాటి వల్ల కలిగే అనర్థాలను నివారించవచ్చని చెబుతుంది. అందుకే నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది.

చిన్న కళ్లు : ఏకాగ్రతకు ప్రతి బింబం. ప్రపంచంలో ప్రతి వస్తువును సూక్ష్మ పరిశీలన, ఏకాగ్రతతో దర్శించాలి. ఆ వస్తువులోని గొప్ప లక్షణాలను, వాటి పనితీరును సృజనను ఒడిసి పట్టాలి. అలాంటి దృష్టి వల్లనే ప్రపంచంలో ఎన్నో ఆవిష్కరణలు జరిగాయి. లక్ష్య సాధనకు ఇది ఉపయుక్తం.



ఏకదంతం : మంచిని స్వీకరించి, చెడును పారదోలాలన్న విషయాన్ని తెలియజేస్తుంది. ఎదుటి వారిపై ఈర్ష్య పడకుండా మనలోని లోపాలు ఏమిటో తెలుపుతుంది. చేతిలో ఉండే గొడ్డలి మనలో అంతర్గతంగా ఉండే చెడు లక్షణాలను గుర్తించి వాటికి చరమగీతం పాడాలనేదే.. దీని అర్థం. చెడు స్నేహితులను, చెడు అలవాట్లను త్యజించి సుఖమయ జీవనం సాగించాలని చెబుతుంది. ముద్గల పురాణం ప్రకారం వినాయకుని రెండో అవతారం ఏకదంతావతారమని చెబుతారు.

పొడవైన తొండం : అమోఘ గ్రహణశక్తికి ఇది ప్రతిరూపం. లక్ష్యసాధనలో నిర్దిష్ట ప్రణాళిక అవసరాన్ని చాటి చెబుతుంది. విద్యార్థులు ఎంత చదివామన్న దానికంటే చదివింది ఎంత వరకు గ్రహించామన్నదే ముఖ్యం. ఈ ప్రాధాన్యంగానే భవిష్యత్తు కార్యాచరణ సాగాలన్నది ఉద్దేశం.

పెద్ద పొట్ట : ఇది ఆరోగ్య సూక్ష్మాన్ని వివరిస్తుంది. పెద్ద పొట్టతో కలిగే అనర్థాలను చెబుతూనే.. ఆరోగ్య జీవనానికి ఏమి చేయాలో స్పష్టం చేస్తుంది గణనాథుని బొజ్జ. పెద్ద పొట్ట మొదటి నుంచి (గుప్తుల కాలం నుంచి) శిల్పాలలో కూడా కనిపిస్తూవుంటుంది.

కుడి చెయ్యి : సకల కార్యల్లోనూ భక్తులను దీవిస్తూ మీకు నేనున్నానంటూ అభయమిస్తుంది. ఇదే సమయంలో సంకల్పం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ విజయానికి చేరువ కావాలని సూచిస్తుంది.

ఎలుక : జ్ఞానానికి చిహ్నం, అన్ని జీవుల పట్ల సమభావం ఉండాలని తెలియజేస్తుంది.

పొడవైన నాగబంధం : శక్తికి, కుండలికి సంకేతం.

రైల్వేకోడూరు

దివ్యదర్శనం సద్వినియోగం చేసుకోవాలి

పెనగలూరు,న్యూస్‌టుడే: మండల పరిధిలోని ప్రజలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దివ్యదర్శనం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శిరీష, దేవాదాయశాఖాధికారి శ్రీనివాసులు తెలిపారు. శనివారం పెనగలూరు తహసీల్దార్ కార్యాలయంలో దివ్యదర్శనానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. మండల వ్యాప్తంగా 190 మంది వెళ్లడానికి వీలుగా ఏర్పాటు చేశామని చెప్పారు. 70 శాతం ఎస్సీ ఎస్టీలు, 20 శాతం బీసీలు, 10 శాతం ఓసీలు వెళ్లడానికి వీలుందన్నారు. ఇప్పటి వరకు 40 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. మహానంది, తిరుమల, శ్రీశైలం, పెద్దకాకాని, తిరుచానూరు, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాల సందర్శన ఉంటుందన్నారు. సోమవారం ఉదయం వరకు తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తు పత్రాలు అందించాలని సూచించారు.



దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ శిరీష, అధికారులు

కంప్యూటర్ పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

పుల్లంపేట, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎస్ఎస్ఏ ఏఎస్‌వో గురుస్వామి పేర్కొన్నారు. శనివారం ఆదర్శపాఠశాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదో తరగతి విద్యార్థుల కంప్యూటర్ తరగతులను పరిశీలించారు.

చుట్టూ జనావాసం.. మధ్యలో 'మద్యం'వ్యాపారం

మనశ్శాంతిని కోల్పోతున్నామంటున్న ప్రజలు... ముఖ్యమంత్రి పేషీకి ఫిర్యాదుచేసిన న్యాయవాది... అంతా నిబంధనల ప్రకారమేనంటున్న అధికారులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్‌రోడ్డు.. రెండునెలల క్రితంవరకు అక్కడి వాతావరణం ఆహ్లాదంగా ఉండేది. సాయంత్రమైతే ఆడలాడుకునే పిల్లలు, కబుర్లు చెప్పుకునే మహిళలతో ప్రశాంతంగా ఉండేది. కొత్త మద్యం విధానంలో భాగంగా జూన్‌లో ఇక్కడ రెండు మద్యం దుకాణాలను ఏర్పాటుచేశారు. దీంతో అక్కడి వాతావరణమే మారిపోయింది. సాయంత్రమైతే ఆ రెండుదుకాణాలవద్ద బారులుతీరే మందుబాబులు, వారుచేసే గోలతో అంతా మారిపోయింది. తాగినవారు ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. దీంతో మహిళలు ఇంటినుంచి బయటకువచ్చే పరిస్థితికూడా మారిపోయిందని అక్కడివారు ఆవేదన చెందుతున్నారు.

◆ ఈ పరిస్థితిపై ఈనెల 24న న్యాయవాది ఆర్‌సీ. సురేష్‌బాబు స్థానికులతోకలసి విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. నివాసాల మధ్య మద్యం దుకాణాలు వద్దని ఎంతచెప్పినా అధికారులు వినిపించుకోలేదని ఆయన చెబుతున్నారు. తన ఇంటిముందే తాగడం, పడిపోవడం చేస్తున్నా ఏంచేయలేని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఆడపిల్లలు, మహిళలు ఇంట్లో ఉంటున్నారని మద్యం తలకెక్కినవారు ఇంటిముందే పడిపోతున్నారని ఆ చుట్టుపక్కలవారు చెబుతున్నారు. వారిని ఏదైనా మందలిస్తే తమపై దౌర్జన్యానికికూడా వెనకాడడంలేదని భయపడుతున్నారు. ఈ పరిస్థితులను చక్కదిద్దాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని వారంటున్నారు.



నివాసాలమధ్య సాయంత్రమైతే ఆహ్లాదం బదులుగా మందుబాబుల గోల



మందుబాబుకు విశ్రాంతి.. ఇంటి యజమానికి అశాంతి

ముఖ్యమంత్రికి ఫిర్యాదుచేశాం



ఇక్కడ రెండు పాఠశాలలు, రెండు కళాశాలలు, సుమారు 2,500మంది జనాభా నివసిస్తున్నారు. నిత్యం వందలమంది ఆడపిల్లలు విద్యాలయాలకు తిరుగుతుంటారు. అయినా వ్యాపారులు మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. తాగిన గ్లాసులు ఇతర చెత్తాచెదారాలను మాఇళ్లముందు పోస్తున్నారు. మద్యం తాగించే పర్మిట్ గదులనుకూడా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేశారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టరు, ఎస్పీలవద్దనుంచి ముఖ్యమంత్రి కార్యాలయం, రాష్ట్ర గవర్నరువరకు అందరికీ ఫిర్యాదు చేశాం. కానీ స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని మద్యం దుకాణాలను ఇక్కడినుంచి తరలించే ఏర్పాటుచేస్తే ఎంతోమందికి మేలుచేసినట్లవుతుంది.

- ఆర్‌సీ. సురేష్‌బాబు, న్యాయవాది, రైల్వేకోడూరు

వ్యాపారులను హెచ్చరిస్తున్నాం



మద్యం దుకాణాల ఏర్పాటులో ఎక్కడా నిబంధనలను ఉల్లంఘించలేదు. ప్రభుత్వం, న్యాయస్థానాలు సూచించినమేరకే అనుమతులు మంజూరు చేశాం. అయినా స్థానిక ప్రజలకు, మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని వ్యాపారులను హెచ్చరిస్తూనే ఉన్నాం. ఆర్ఎస్ రోడ్డులోని దుకాణాల యజమానులకు మరోసారి ఆదేశాలు జారీచేస్తాం. చుట్టుపక్కలవారికి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

- జి. శివసాగర్, ఎక్సైజ్ సీఐ, రైల్వేకోడూరు

కొట్టడానికి వస్తున్నారు



మాఇంటిపక్కనే మద్యం దుకాణం పెట్టారు. ఉదయం సాయంత్రమన్న తేడాలేదు. ఎప్పుడూ తాగేవారిగోలే. మత్తు తలకెక్కినవారు ఇంటిముందు పడిపోతున్నారు. పక్కకు వెళ్లమంటే దౌర్జన్యం చేస్తున్నారు. ఇళ్లముందే మూత్రవిసర్జన కూడా చేస్తున్నారు. ఎంతో కష్టపడి ఇల్లు కట్టుకున్నాం. ఇప్పుడు వాతావరణం ఇలా తయారైంది. నాకు ముగ్గురు ఆడపిల్లలున్నారు. బయటకి రావాలన్నా అవమానంగా ఉంటోంది. ఏంచేయాలో దిక్కుతెలియడం లేదు.

- తుర్రా సుబ్బరాయుడు, స్థానికుడు, రైల్వేస్టేషన్‌రోడ్డు

బహిరంగ చర్చకు సిద్ధమా..?

◆ ఎమ్మెల్యేకి మాజీ ఎమ్మెల్సీ సూటిప్రశ్న



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గ అభివృద్ధి కోసం మీరేం చేశారో - నేనేం చేశానో ప్రజల మధ్య చర్చించడానికి మీరు సిద్ధమా అంటూ మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులును పత్రికా ముఖంగా ప్రశ్నించారు. స్థానిక తన నివాసంలో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓ వార్తాచానల్ నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వం రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలేదని, తమకు కనీసం సీడీపీ నిధులుకూడా ఇవ్వడంలేదని అందువల్ల తానేమీ చేయలేకపోతున్నానని చెప్పడంవల్ల తాను స్పందించాల్సి వచ్చిందన్నారు. అంత బలహీనమైన ఎమ్మెల్యేగా ఉండేబదులు ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేస్తే ఉపఎన్నికలు వస్తాయి, దాంతో ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుందని సలహామాత్రమే ఇచ్చానని చెప్పారు. అయితే అందుకు ఎమ్మెల్యే ప్రతిస్పందిస్తూ రూ. వెయ్యికోట్ల అభివృద్ధి పనులు తీసుకువస్తే రాజీనామా చేస్తానని చెప్పారన్నారు. తాను తెలుగుదేశంపార్టీలో చేరి కేవలం ఆరు నెలలే అయిందన్నారు. అందునా తాను ఆపార్టీలో కేవలం ఒక క్రియాశీలక సభ్యుడిని మాత్రమేనని చెప్పారు. అందువల్ల రూ. వెయ్యికోట్ల నిధులు తేవడం తనవల్ల కాదని చెప్పారు. ఎమ్మెల్యే రాజీనామాచేసి ఉపఎన్నికలకు తెరతీస్తే మాత్రం నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఏమాత్రం తక్కువకాకుండా రైల్వేకోడూరుకీ నిధులు తీసుకురాగలనని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచి నార్జాల హేమరాజ్, మావిళ్ల సుబ్రమణ్యం, అన్నపూర్ణమ్మ, నారాయణరాజు పాల్గొన్నారు.

విద్యార్థుల వనవిజ్ఞాన యాత్ర

చిట్వేలి, న్యూస్‌టుడే: ప్రకృతి ప్రత్యేకతలపై విద్యార్థులు ఎంతో నేర్చుకోవాలని స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం నాడు చిట్వేలి అటవీశాఖ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఈ విహారయాత్రలో పాల్గొన్నారు. అటవీ జీవితం, మొక్కలు, అడవి, ఔషద మొక్కలు, జీవవైవిధ్యం ఇలా పలువిషయాలను విద్యార్థులకు అటవీ సిబ్బంది వివరించారు. కడప-నెల్లూరు జిల్లాలో విస్తరించియున్న వెలిగొండల అటవీక్షేత్రంలో ఎన్నో సుందరమైన ప్రాంతాలు సమాహారమై ఉన్నాయన్నారు. మన ప్రాంతానికే ప్రత్యేకమైన వృక్షాలలో రారాజు ఎర్రచందనం వృక్షాలను చూపించి వాటి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. సరిహద్దు నుంచి మల్లెమడుగుకు వెళ్లే దారిలోని వంకలను, కరక, ఒరిపిచెట్టు, పొడపత్రి, అడవినిమ్మ, బిక్కి, అడవికంది చెట్లను చూపించి వాటి ప్రాశస్త్యాన్ని వివరించారు. అటవీశాఖ ఏర్పాటు చేసిన మంచినీటి వసతి, సాసర్‌పిట్ గురించి విద్యార్థులు ఎక్కువగా అడిగి తెలుసుకోవడం కనిపించింది. వన విజ్ఞాన యాత్ర తమకు ఎంతగానో లాభించిందని మరుపురాని ఆనందాన్ని, విజ్ఞానాన్ని పొందగలిగామని విద్యార్థులు మురిసిపోయారు. కార్యక్రమంలో సెక్షన్ అధికారి దివాకర్, ఎఫ్‌బీవోలు లింగారెడ్డి, స్నేహలత, సావిత్రమ్మ, ఏబీవో ఈశ్వరయ్య, సలీం, కూటాలమర్రి బేస్‌క్యాంప్ సిబ్బంది వెంకటేష్, శివయ్య, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నిర్మల, ఏబీఎన్ ప్రసాద్, మల్లికార్జున, డీ. శ్రీనివాసులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు: విద్యార్థులకు చిన్నతనం నుంచే అడవులు, పర్యావరణం, వన్యప్రాణులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రైల్వేకోడూరు రేంజర్ నయీంఅలీ పేర్కొన్నారు. 'నేచర్‌క్యాంప్' కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయించి స్థానిక నారాయణ ఉన్నతపాఠశాల విద్యార్థులను అడవులకు తీసుకువెళ్లారు. శేషాచలం అడవుల ప్రాముఖ్యత, ఇక్కడున్న ఎర్రచందనం వనాలు, జలపాతాలు, ఔషధమొక్కలవంటివాటిపె అవగాహన కల్పిస్తామన్నారు.



విద్యార్థులను విజ్ఞానయాత్రకు తీసుకెళుతున్న అటవీ అధికారులు



సాసర్‌పిట్‌పై వివరిస్తున్న అటవీ సిబ్బంది

సరైన సమాచారం అందిస్తేనే అంతర్జాలంలో నమోదు

పుల్లంపేట: రైతులు తమ భూములకు సంబంధించిన సరైన సమాచారం అందిస్తేనే అంతర్జాలంలో నమోదు చేయడం జరుగుతుందని తహసీల్దారు గౌరీశంకరరావు పేర్కొన్నారు. శనివారం వెలుగు ఆధ్వర్యంలో పండ్లతోటల పెంపకంలో రైతులకు వెలుగు ఆధ్వర్యంలో మంజూరు చేశారు. సంబంధిత రైతులకు సంబంధించిన పాసుపుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీసీ గోవిందమ్మ, క్షేత్ర సహాయకుడు పాల్గొన్నారు.

ఘనంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

టి.కమ్మపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలోని టి.కమ్మపల్లెలో శనివారం వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తొలుత వెంకయ్యస్వామి పాలరాతి విగ్రహానికి పంచామృభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకయ్యస్వామి చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఏర్పాటు చేసి గ్రామోత్సవం చేశారు. ఈ గ్రామోత్సవం టి.కమ్మపల్లె పురవీధుల గుండా సాగింది. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. స్వామి వారిని దర్శించుకోవడానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలి వచ్చారు.



కర్పూరహారతి అందుకుంటున్న వెంకయ్యస్వామి

దాతల ప్రోత్సాహకం అభినందనీయం

చక్రంపేట(పెనగలూరు): విద్యార్థుల అభివృద్ధికి దాతల ప్రోత్సాహకం అభినందనీయమని చక్రంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జిలాని బాషా పేర్కొన్నారు. శనివారం ఉదయం ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరం ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 'కట్టారే ప్రకాశ్ మౌళి చారిటబుల్ ట్రస్టు' ద్వారా నగదు ప్రోత్సాహక బహుమతిని అందించారు. సిరిగిరి అజయ్ కుమార్‌రెడ్డి, కంచర్ల చంద్రకళ, ఏనుగుల ప్రసన్నకు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో తిరుమల రెడయ్య నాయుడు, రామయ్య, నరసింహులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు

	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : ఆనందో బ్రహ్మ **శ్రీ కృష్ణా :** అర్జున్‌రెడ్డి **లవ :** నేనేరాజు నేనేమంత్రి **సిద్ధేశ్వర :**జయ జానకీనాయకా. **ఎస్ఆర్ :** వివేకం

రైల్వేకోడూరు



రైల్వేకోడూరు: సాయినగర్‌లో ఏర్పాటుచేసిన చదువుల గణపతి

ప్రమద గణనాథునికి...
జననీరాజనం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వినాయకచవితి ఉత్సవాలు రైల్వేకోడూరులో ఘనంగా జరుగుతున్నాయి. వీధి వీధినా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలు కన్నులపండుగ చేస్తున్నాయి. ప్రజలు ప్రమద గణనాథునికి నీరాజనాలు సమర్పిస్తున్నారు. పట్టణంలోని రంగనాయకులపేటలో యువకులు కేవలం మట్టితోమాత్రమే తయారుచేసిన వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. శుక్రవారం పండుగ సందర్భంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు పలుప్రాంతాల్లో వినాయకుడిని దర్శించుకున్నారు. ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలను బాపే వినాయకచవితి అందరికీ శుభాలనివ్వాలని వేడుకుంటున్నట్లు వారు చెప్పారు. రెండ్రోజులపాటు వర్షాలు చోటుచేసుకున్నా ప్రజలు మాత్రం ఉత్సాహంగా చవితి వేడుకలను జరుపుకున్నారు. విద్యుత్తు, పోలీస్‌శాఖల అధికారులు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటుచేసినట్లు సీఐ సాయినాథ్ పేర్కొన్నారు. మూడవరోజుకావడంతో ఆదివారం నిమజ్జన కార్యక్రమాలను నిర్వహిస్తామని కార్యనిర్వాహకులు తెలియజేశారు.

చిట్వేలి: ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య వినాయకుని పండుగ జరుపుకోవాలని, మండలంలోని ప్రజలందరికీ గణనాథుని ఆశీర్వాదాలు లభించాలని వినాయకున్ని వేడుకున్నట్లు రైల్వేకోడూరు నియోజకవర్గ తెదేపా బాద్యుడు కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. పండుగలను ఆధ్యాత్మిక భావనలతోనే జరుపుకోవాలని యువకులకు సూచించారు. శనివారం చిట్వేలి కొత్తబస్టాండులో నెలకొల్పిన వినాయకుని వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో.. ప్రతీ వీధిలోనూ గణనాథుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి వినాయక చవితి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. నిన్న తెల్లవారుఝాము నుంచి విగ్రహ ప్రతిష్ఠ, పందిళ్ల ఏర్పాటు, విద్యుత్తు దీపకాంతులు, మండపంలో అలంకరణలతో చిట్వేలి మండల యువత హడావుడి కనిపించింది. పండుగ ముందురోజే చెన్నై, బెంగళూరు, హైదరాబాదులలో ఉద్యోగాలు చేస్తున్న యువత, సుదూర ప్రాంతాలైన కువైట్, దుబాయ్, ఖత్తర్ లాంటి దేశాలలో పనిచేస్తున్నవారు సైతం రావడం ఈ సంవత్సరం విశేషం. శనివారం మండలంలోని ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : లోకపూజిత శరణు గణేశ..లోక శరణు..శరణు గణేశ అంటూ ప్రతి మది పులకించింది. జొజ్జ గణపయ్యకు అపురూప స్వాగతం పలికి భక్తులు పూజలో నిమగ్నమయ్యారు. శుక్రవారం వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి గ్రామం, పల్వరైజింగ్ మిల్లుల వద్ద భక్తులు పెద్దఎత్తున విగ్రహాలను ఏర్పాటు చేసి పూలు, పండ్లతో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఆదివారం నుంచి వినాయకుని నిమజ్జనాలు పలుగ్రామాల్లో జరుగనున్నాయి.

రైల్వేకోడూరు గ్రామీణ, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా ప్రజలు నిర్వహించారు. మండల పరిధిలోని రెడ్డివారిపల్లెలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అనంతరాజుపేట పంచాయతిలోని తూర్పుపల్లె, తంబిళ్లవారిపల్లె గ్రామాలలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజం సుకుమార్‌రెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు పంజం వేణుగోపాల్‌రెడ్డి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. కోటరోడ్డు కూడలిలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద శుక్రవారం రాత్రి ప్రత్యేకంగా పాట కచేరి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మైసూరువారిపల్లె పంచాయతీ శాంతినగర్‌లో సర్పంచి దివిటి రామ్మోహన్ ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు.

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండలంలో వినాయక చవితి పండుగను శుక్రవారం భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. శనివారం మండలంలో వాడవాడలా ఏర్పాటు చేసిన 78 గణనాథుల విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పుల్లంపేట బావనారుషి ఆలయం, బ్యాంకు సమీపంలో, అనంతంపల్లె, జానకిపురం, పుత్తనవారిపల్లె, టి. కమ్మపల్లె, బావికాడపల్లె, వత్తలూరు, కొత్తపేట తదితర గ్రామాల్లోని గణపతి ఉత్సవాలను పురస్కరించుకొని అన్నదానం నిర్వహించారు. బ్యాంకు సమీపంలోని విగ్రహం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ చెన్నకేశవ దంపతులు పాల్గొని వడ్డించారు. పుత్తనవారిపల్లె యువత ఐదు అడుగుల మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారు. పోలీసుల అనుమతితో 78 విగ్రహాలను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.

పెనగలూరు, న్యూస్‌టుడే: గణపతి నామం ఊరూరా మార్మోగింది. శుక్రవారం వినాయకచవితి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. పెనగలూరు దళితవాడలు, కొత్తపల్లి, ఈటమార్పురం, కంబాలకుంట, శింగనమల మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి పలు రకాల పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహించారు. కొత్తపల్లిలో పాట కచేరీ, పెనగలూరు దళితవాడల్లో చెక్కభజన కార్యక్రమాలు ప్రజలకు ఆకట్టుకున్నాయి.



రైల్వేకోడూరు: రంగనాయకులపేటలో మట్టి గణపతి



ఓబులవారిపల్లె: గణపయ్యను దర్శించుకుంటున్న భక్తులు



పెనగలూరు: వినాయకుని పూజల్లో కొత్తపల్లి వాసులు




చిట్వేలి: వినాయకుని పూజలు నిర్వహిస్తున్న కస్తూరి



వినాయకునితో సాతుపల్లి యువకులు



పుత్తనవారిపల్లెలో యువత మట్టితో చేసిన బొజ్జగణపయ్య



రైల్వేకోడూరు గ్రామీణ: తంబిళ్లవారిపల్లెలో..



రెడ్డివారిపల్లెలో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల







అనంతంపల్లెలో... ఉర్లగట్టుపోడులో... పుల్లంపేటలోని వినాయకునికి జైకొడుతున్న యువకులు

విద్యతో ఉన్నత అవకాశాలు

పుల్లంపేట, న్యూస్‌టుడే: ఉన్నత చదువులే గొప్ప ఆశయాలకు మార్గదర్శకాలని డిప్యూటీ డీఈవో నాగమునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక ఆదర్శపాఠశాలలో సర్వే 'జన' సేవా సమితి ఆధ్వర్యంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపి పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు పతకాలు, నగదు ప్రోత్సాహం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం చిన్నదైనా అక్కడ అభివృద్ధికి ఆధారం చదువేనన్నారు. ఏడేళ్ల క్రితం మిత్రుడైన సామా జనార్దన్ యాదవ్ రోడ్డు ప్రమాదంలో చనిపోతే అతడి మిత్ర బృందం ఇప్పటికి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఏడాదికే కుటుంబసభ్యుల్లో ఒకరిని కోల్పోతే మరిచిపోయే ఈ రోజుల్లో ఇప్పటికి మిత్రుని పేరు మీద సేవా సమితి ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడటం ఆదర్శప్రాయమన్నారు. అనంతరం తహసీల్దారు గౌరీశంకరరావు, ఏఎస్‌వో గురుస్వామి, ప్రధానోపాధ్యాయులు ఎస్వీనారాయణ, వేణుగోపాల్, క్రిష్ణవేణి, టి.వి.క్రిష్ణయ్య, మధుసూదనరెడ్డి, రామయ్య, మురళీ, ప్రిన్సిపల్ షిజోమైఖేల్ హాజరై సేవా సమితి సేవలను కొనియాడారు. బోటుమీదపల్లెలో ఉత్తమ సేవలు అందించి బదిలీపై వెళ్లిన రమణమూర్తి అధికారులు, సేవా సమితి సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు.



విద్యార్థిని తల్లికి పతకం, నగదు అందిస్తున్న డిప్యూటీ డీఈవో, తహసీల్దారు, ప్రధానోపాధ్యాయులు

నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

చిట్వేలి, న్యూస్‌టుడే: మండలంలో ఎంతో ప్రత్యేకంగా..వైభవంగా జరిగే వినాయకచవితి పండుగను ప్రమాదాల రహితంగా నిర్వహించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎస్సై డాక్టర్ నాయక్ తెలిపారు. శనివారం వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాలను ఆర్ఐ రామ్మోహన్‌తో కలిసి స్వయంగా పర్యవేక్షించారు. పలుప్రదేశాలను పరిశీలించారు. చెర్లోపల్లె దగ్గర ఉన్న యల్లమరాజుచెరువును ఎంపిక చేశారు. అక్కడ నిమజ్జనం జరిగే రోజులలో కావలసిన ప్రాథమిక సౌకర్యాల ఏర్పాటు, విద్యుత్తు, మంచినీటి వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు ఆభరణాలతో రాకూడదని ఎస్సై సూచించారు.



యల్లమరాజు చెరువును పరిశీలిస్తున్న ఎస్సై, ఆర్ఐ

పేరు జాతీయం.. తీరు ప్రాణాంతకం

- జాతీయ రహదారి నిర్వహణపై అలవిమాలిన అలసత్వం
- అడుగడుగునా నెర్రెలు.. పగుళ్లు.. గుంతలు
- మరమ్మతులకు రూ.40 కోట్లతో ప్రతిపాదనలు.. అరకొర పనులు
- ఇదీ కడప- రేణిగుంట జాతీయ రహదారి తీరు



ఒంటిమిట్ట మండలం మంగంపేట- మంటపంపల్లె ప్రాంతంలో అధ్వానంగా ఉన్న రహదారి

అది జాతీయ రహదారి. నిత్యం వేలాది వాహనాలు పరుగు తీసే మార్గం. అద్దంలా ఉంటుందని ఊహించుకుంటే పొరపడినట్లే. అడుగడుగునా పగుళ్లు.. గుంతలు.. అతుకులు.. గతుకులతో ప్రమాదకరంగా మారింది. ప్రయాణం ప్రాణాంతకమవుతోంది. నిర్వహణ పట్ల పాలకుల ఉదాసీనత.. ప్రయాణికుల పాలిట శాపంగా పరిణమించింది. నిత్యం ఏదో ఒక ప్రాంతంల్లో ఈ రహదారి రక్తసిక్తం అవుతున్నా ఎవరికీ పట్టడం లేదు. దారి దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులు చేయాలని నిర్ణయించారు. నిధులిచ్చినా పనుల ప్రతిపాదనలకు ఇంకా ఆమోదం రాలేదు. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే మార్గాలు కూడా బాగున్నాయి. అంతరాష్ట్రాలను అనుసంధానం చేసే ఈ రహదారి చూస్తే మాత్రం గుండె దడ పుడుతోంది.

- ఒంటిమిట్ట, న్యూస్‌టుడే

✶ కడప- రేణిగుంట జాతీయ రహదారి- 716పై ప్రయాణమంటే ప్రాణాలు అరచేతపెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వెళ్లాల్సిందే. జిల్లాలో కడప నగర శివారు నుంచి జిల్లా సరిహద్దు కుక్కలదొడ్డి వరకు 117.6 కి.మీ దూరం ఉంది. చిత్తూరు జిల్లా కుక్కలదొడ్డి నుంచి రేణిగుంట వరకు మరో 20 కి.మీ ప్రయాణం సాగించాలి. ఇదివరకు రేణిగుంట నుంచి అనంతపురం జిల్లా రాయలచెరువు వరకు రెండు వరుసల మార్గం 259 కి.మీ ఉండేది. ఇందులో కొంత మేర రాష్ట్ర రహదారి-31గా ప్రకటించారు. రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు నెలల క్రితం రాష్ట్ర స్థాయి నుంచి జాతీయ రహదారుల విభాగానికి బదలాయించారు. తొలివిడతలో రూ.40 కోట్లు ఇచ్చేందుకు కేంద్ర రహదారుల శాఖ ముందుకొచ్చింది. ప్రమాదకరంగా మారిన ప్రాంతాల్లో మరమ్మతులు చేయించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడెక్కడ ఏయే పనులు చేయాలని జాతీయ రహదారుల శాఖ సాంకేతిక నిపుణులు గుర్తించారు. ఈమేరకు అంచనాలు రూపొందించి కేంద్ర సంస్థకు ప్రతిపాదించారు. కాకపోతే ఇందుకు సంబంధించిన దస్త్రానికి ఆమోదం లభించలేదు. ఈ కారణంగా కడప గడపలో ఇంకా ఎలాంటి పనులు చేపట్టలేదు. మైలురాళ్లపై సమాచారం పాతదే దర్శనమిస్తుంది.

వారధి ఎన్నడు కూలిపోతుందో..

ఒంటిమిట్ట చెంత అలుగు వంకపై రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన వారధి శిథిలావస్థకు చేరింది. పెచ్చులు ఊడిపోతున్నాయి. కూలే స్థితికి చేరింది. దీనిపై భారీ వాహనాలు తిరుగుతున్నాయి. ఎన్నడు కూలిపోతుందో, ఎంతమంది ప్రాణాలను తీస్తుందో అనే బెంగ వాహనాదారుల్లో నెలకొంది.

నెర్రెలు.. పగుళ్లు: ఒకటిన్నర దశాబ్దం క్రితం ఈ రహదారిని విస్తరించి అభివృద్ధి చేశారు. ఆ తర్వాత అప్పుడప్పుడు దెబ్బతిన్న చోట తాత్కాలికంగా మరమ్మతులు చేస్తున్నారు. నాలుగు వరుసలకు విస్తరించాలని పలు దఫాలు ప్రతిపాదించినా అది ఆచరణకు నోచుకోలేదు. కొత్తమాధవరం- ఒంటిమిట్ట, నందలూరు- ఒంటిమిట్ట మధ్యలో ఎక్కువగా నెర్రెలిచ్చింది. కొన్ని చోట్ల పెద్దపెద్ద పగుళ్లు ఏర్పడినా బాగు చేయట్లేదు. వీటికారణంగా వాహనాల చక్రాలు దెబ్బతింటున్నాయి. అదుర్లతో విడి భాగాలు అరిగిపోతున్నాయి. జిల్లాలో 40 కి.మీ పొడవున రోడ్డు దెబ్బతిన్నట్లు గుర్తించారు. 69 వేగ నిరోధకాలు (స్పీడ్ బ్రేకర్లు) ఉన్నాయి. వీటిని తొలగించాల్సి ఉన్నప్పటికీ కొన్నింటిని తీసేశారు.

ఎక్కడెక్కడ.. ప్రమాదకరం

20-21.6 కి.మీ, 39- 40.2, 42.3- 49.6, 50.6- 52.0, 61.6- 62.6, 66.6- 72, 75- 83.2, 89.4- 89.6, 91.2- 91.4, 92.1- 92.2, 92.6- 93, 94.6- 95, 95.4- 96.2, 97- 101, 105- 107, 126.6- 131.8, 137- 137.6 కి.మీ మధ్య రహదారి పాడైనట్లు జాతీయ రహదారుల విభాగం సాంకేతిక నిపుణుల పరిశీలనలో వెలుగు చూసింది. చిత్తూరు జిల్లాలోనూ 6 కి.మీ మేర మరమ్మతులు చేయాల్సి ఉంది. 116 ప్రమాదకర ప్రాంతాలు ఉన్నాయని నివేదించారు. తాత్కాలికంగా మరమ్మతులు చేసేందుకు రూ.45 కోట్లు కావాల్సి ఉంది. వేగ నియంత్రికల తొలగింపు, సూచికలు ఏర్పాటు చేసేందుకు మరో రూ.2 కోట్లు అవసరమని అంచనా వేశారు. వెంటనే అనుమతులు తెప్పించి మరమ్మతులు చేయిస్తే రహదారి ప్రమాదాలను నియంత్రించవచ్చు.



నడింపల్లె శివారులో రహదారి చివర్లో కోతకు గురై



ఏకశిలానగరి చెరువు కట్ట తూము చెంత నిరుడు ఆగస్టు 12న లారీ ఢీకొనడంతో ఇది దెబ్బతింది

త్వరలో పనులు చేపడతాం

కడప- రేణిగుంట జాతీయ రహదారి కొంతమేర దెబ్బతిన్నట్లు గుర్తించాం. కేంద్ర జాతీయ రహదారుల విభాగం సంస్థ రూ.40 కోట్లకు పరిపాలన అనుమతిచ్చింది. కొంత నిధులొచ్చినట్లు సమాచారం. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం. పనుల అంచనాలు రూపొందించాం. అధికారిక ఆమోదం రాలేదు. అతి త్వరలో అనుమతులు తెప్పిస్తాం. వీలైనంత త్వరగా గుత్తపత్రాలను ఆహ్వానించి దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతుల పనులు చేయిస్తాం. రెండో దశలోనూ నిధులు తెప్పించేందుకు చర్యలు తీసుకుంటాం.

- ఎం.శివకుమార్, పర్యవేక్షక నిపుణుడు, జాతీయ రహదారుల విభాగం, అనంతపురం

రంగనాథస్వామి ఆలయ ముఖద్వారానికి తలుపులు బహూకరణ



ఆలయ ముఖద్వారానికి ఏర్పాటుచేసిన తలుపులు

పులివెందుల, న్యూస్‌టుడే : శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మించిన స్థానిక శ్రీరంగనాథస్వామి ఆలయ ముఖద్వారం తలుపులు దెబ్బతిన్నాయి. దశాబ్దాలుగా తలుపులు లేవు. నూతన తలుపులు సమకూర్చేందుకు తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ముందుకొచ్చారు. తన తల్లిదండ్రులు ఎం.బాలరెడ్డి, లక్ష్మినారాయణమ్మ జ్ఞాపకార్థం రూ.3.47 లక్షలతో తలుపులు ఏర్పాటు చేయించారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకుని శనివారం వాటిని ఆలయ ద్వారానికి అమర్చి పూజలు చేశారు.

వెంకట్‌కు వండర్ బుక్ ఆఫ్ రికార్డు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : పట్టణానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మానసిక వైకల్యం కలిగిన కామిశెట్టి వెంకట్‌కు లండన్‌కు చెందిన వండర్ బుక్ ఆఫ్ రికార్డు అంతర్జాతీయ పురస్కారం దక్కింది. పుట్టుకతో మానసిక వికలాంగుడైనా తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వివిధ కార్యక్రమాల్లో ప్రత్యేకత చాటుకున్నారు. ఇప్పటికే రాష్ట్రపతి పురస్కారం పొందారు. పెదవుల కదలికలతో పాటలు పాడటం, నృత్యం, డైలాగులు పలకటంలో ప్రతిభ చూపుతున్నారు. ఈ బాలుడి తల్లి విశాలాక్షి, తండ్రి రాధాకృష్ణయ్య తమ కుమారుడికి తగిన గుర్తింపు ఇవ్వాలని గతంలో వండర్ బుక్ ఆఫ్ రికార్డుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ సంస్థకు చెందిన హైదరాబాదులోని ప్రధాన కార్యాలయానికి చెందిన బాధ్యులు బింగి నరేంద్ర గౌడ్ వెంకట్‌కు అవార్డును ఇవ్వాలంటూ సిఫారసు చేశారు. ఈ మేరకు లండన్ సంస్థ అధ్యక్షుడు నీలం వెంకట్‌కు అవార్డును పంపించారు. తల్లిదండ్రులకు తపాలా ద్వారా అవార్డును జిల్లా కలెక్టరు బాబూరావు పరిశీలించి అందించారు. తమ కుమారుడికి లండన్ సంస్థ నుంచి అవార్డు రావడం హర్షించదగిన విషయమని కలెక్టరు వెంకట్‌ను అభినందించినట్లు తల్లి విశాలాక్షి తెలిపారు.



వెంకట్‌ను అబినందిస్తున్న కలెక్టరు బాబూరావు



..లండన్ నుంచి వచ్చిన అవార్డు

నంద్యాల ఫలితం తర్వాత వైకాపా ఖాళీ

అరవిందనగర్, (న్యూస్‌టుడే, కడప): ఆయన రాష్ట్రానికి ప్రతిపక్ష నేత కనీసం రెండు రోజుల కంటే ఎక్కువ తన నియోజకవర్గంలో ఉండరు. నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి పాలైతే తన ఉనికి ఉండదనే భయంతో ఎన్నడూ లేనంతగా ఏకంగా 13 రోజుల పాటు ప్రచారం చేశారు. అది ఎన్నికల ప్రచారం కూడా కాదు కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలుగుదేశం పార్టీని తిట్టడం కోసమే అక్కడున్నట్లుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి అన్నారు. కడపలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ఎన్నికల తర్వాత వైకాపా ఉండదని చెప్పారు. తల్లి దండ్రులను పోగొట్టుకుని ప్రజల కోసం అఖిల పని చేస్తుంటే రోజా అనరాని మాటలు అంటోందని గతాన్ని నెమరేసుకుంటే ఏంటో అందరికీ తెలుసునన్నారు. సెప్టెంబర్ నెలలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి శ్రీకారం చుడతాన్నామని అందులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేయనున్నామని దానితో బాటూ జగన్ గురించి ఆయన నోటి దరుసుతనంపై ప్రచారం చేస్తామని చెప్పారు. నంద్యాల ఉప ఎన్నికల్లో 20 వేల ఆధిక్యంతో తెదేపా విజయం సాధిస్తుందని ఆయన ఈ సమావేశంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు హరిప్రసాద్, జిలాని, గోవర్ధన్‌రెడ్డి , దుర్గాప్రసాద్, ఆరీఫుల్లా, అమీర్‌బాబు, బాలకృష్ణయాదవ్, విశ్వనాథ్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, సుభాన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి

దళిత గిరిజనులకు మేలు చేయండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో దళిత గిరిజనులకు మేలు చేసే కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. శనివారం ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించిందని ఈ నేపథ్యంలో వారికి అందాల్సిన కనీస వసులు కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని దాన్ని దృష్టిలో పెట్టుకుని సేవలందించాలన్నారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన దళిత గిరిజనుల వినతులను కలెక్టర్ తీసుకుని పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు బదలాయించారు. కలెక్టర్ సమావేశాలకు హాజరయ్యే సమయంలో అందరూ కచ్చితమైన సమయాన్ని పాటించాలని, టీ బిస్కెట్ తిని వెళ్తామనుకుంటే కుదరదని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

29న హ్యాండ్‌బాల్ బాలుర జిల్లా జట్టు ఎంపికలు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప జిల్లా నందిమండలం జడ్పీ హైస్కూల్‌లో 29న తేదీన జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు, జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వి.లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్ విభాగంలో అండర్-15 బాలుర ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు ప్రధానోపాధ్యాయుడి దగ్గర ధ్రువీకరణ పత్రాన్ని, ఆధార్ కార్డు, 01.01.2002 తర్వాత పుట్టిన వారు అర్హులని తెలిపారు. ఈ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 2, 3వ తేదీలలో కృష్ణా జిల్లా, జి.కోడూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ ఎంపికలకు వచ్చే క్రీడాకారులు నందిమండలం జడ్పీ హైస్కూల్ నందు ఉదయం 9 గంటలకు పీడీ రాజశేఖర్ దగ్గర పేర్లు నమోదు చేయాల్సిందిగా జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వి.లక్షణ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఉప ప్రణాళికపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఉప ప్రణాళిక నిధులకు వారికే కేటాయించేలా చూడాలి అప్పుడే వారికి మేలు చేసిన వారవుతారని కలెక్టర్ బాబూరావు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మీ కోసం హాలులో శనివారం ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దళిత గిరిజనుల తెగల్లో అభివృద్ధిని ఆకాంక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ చట్టబద్ధమైన బాధ్యతను నిర్దేశించిందన్నారు. ఈ ప్రణాళికలో కేటాయించిన నిధులపై జాప్యం వద్దని హితవు పలికారు. అంగన్వాడీ, విద్య, పౌర సరఫరాశాఖ సంయుక్తంగా పనిచేసి దళిత గిరిజనులకు ఎంత మొత్తంలో కేటాయించారో చూసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు భూమి కేటాయింపులో కేవలం రెవెన్యూ శాఖకే కాకుండా ఇతర శాఖలు కూడా స్థలాలను గుర్తిస్తే మంచి బహుమతి అందిస్తాని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు మల్లేష్ మాట్లాడుతూ.. పరిశ్రమల శాఖలో ఉన్న వనరుల గురించి తెలియదని కనీసం మూడు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి చైతన్యం తీసుకు రావలని కోరారు. అనంతరం శాఖల వారీగా సమీక్షించారు. కార్యక్రమంలో డీడీ సరస్వతి, డీఆర్వో నరసింహరావు, డీఆర్‌డీఏపీడీ రామచంద్రారెడ్డి, ప్రత్యేక కలెక్టర్ నాగేశ్వర్రావు, ఏడీ పస్రాద్‌లతో పాటుగా కమిటీసభ్యులు రామచంద్రడు, తదిరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా వర్షం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో పలు ప్రాంఆల్లో ఓ మోస్తారు వర్షం కురిసింది. అందులో భాగంగా కడపలో 2.4 మిల్లీ మీటర్లు, వల్లూరులో 3.6, పెండ్లిమర్రిలో 2.4, సీకేదిన్నెలో 4.2, చెన్నూరులో 3.2, కమలాపురంలో 10.4, ఎర్రగుంట్లలో 6.0, రాయచోటిలో 4.6, చిన్నమండెంలో 1.8, వీరబల్లిలో 3.8, లక్కిరెడ్డిపల్లెలో 3.8, చక్రాయపేటలో 24.6, రామాపురంలో 5.0, సిద్ధవటంలో 3.4, బీమఠంలో 27.2, కలసపాడులో 11.4, గోవరంలో 2.2, బద్వేలులో 4.4, బీకోడూరులో 8.2, పోరుమామిళ్లలో 13.2, చిట్వేలు 16.8, పల్లంపేట 6.8, నందలూరులో 6.2, రాజంపేటలో 18.4, మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జమ్మలమడగులో 13.2, మైలవరంలో 5.8, పెద్దముడియంలో 24.4, ముద్దనూరులో 7.2, కొండాపురంలో 6.4, ప్రొద్దుటూరులో 5.8, చాపాడులో 4.4, దువ్వూరులో 7.6, మైదుకూరులో 4.8, రాజుపాలెంలో 7.4 పులివెందుల 15.6, లింగాల 5.4, వేంపల్లెలో 6.0, వేముల 20.0, తొండూరులో 5.8, సింహాద్రిపురంలో 5.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

తెలుగు వెలుగు.. పల్లెపై అలుగు

(మొదటిపేజీ తరువాయి) రోజు రోజుకు తెలుగు-వెలుగు బస్సు సర్వీసులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీకి ఎక్కువగా పట్టణ ప్రాంత ప్రజల కన్నా గ్రామీణ ప్రాంత ప్రజలు ఎక్కువ మంది ఉంటారు. తెలుగు-వెలుగు బస్సులకు డిమాండు ఉంది. జిల్లావ్యాప్తంగా ఐదు వేల గ్రామాలకు పైగా ఉన్నాయి. ఐదు వేల గ్రామాలకు చెందిన వారిలో చదువుకునే విద్యార్థులుంటారు. విద్యార్థులంతా ఎక్కువగా పట్టణాలకు వచ్చి చదువుకోవాలంటే తెలుగు-వెలుగు బస్సులే దిక్కు.. ఇక్కడ చూస్తే సమయానికి బస్సులేక విద్యార్థులతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలెప్పుడు సురక్షితమైన ప్రయాణానికి ప్రాధాన్యం ఇస్తారు. బస్సులు సకాలంలో రాకపోవడంతో ఆటోలను ఎక్కాల్సి వస్తోంది. ఆటోల్లో ప్రయాణించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రావాల్సిన పరిస్థితి ఉంది. ఏదీ ఏమైనా ఆర్టీసీ గ్రామీణ ప్రాంత ప్రజానీకానికి పూర్తి సేవలందించలేక పోతున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు.

48 బస్సు సర్వీసులు రద్దు : ప్రయాణికులు సరిగా బస్సులు ఎక్కడ లేదనే కారణంతో జిల్లా వ్యాప్తంగా గడిచిన ఏడాది కాలంలో సుమారు 48 బస్సు సర్వీసులను రద్దు చేశారు. వాటిల్లో ఎక్కువ శాతం తెలుగు-వెలుగు ఉండటం గమనార్హం. కేవలం 5 శాతం ఓఆర్ తగ్గిందనే కారణంతో బస్సు సర్వీసులను నిలిపేసిన దాఖలాలున్నాయి. ఇలా బస్సులను రద్దు చేసుకుంటూ వెళ్తే ఇక ప్రయాణికులకు ఎలా గమ్యస్థానాలకు చేర్చుతారు. ఉన్న బస్సులన్నీ రద్దీగా ఉంటాయి, గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కార్మికులు విధులకు వచ్చినప్పటికీ ప్రయాణికులు లేరనే కారణంతో బస్సు సర్వీసును రద్దు చేసిన దాఖలాలు ఉన్నాయి. ఉన్న ఫలంగా బస్సు సర్వీసును రద్దు చేస్తే ఆ బస్సును నమ్ముకుని వచ్చిన సాధారణ ప్రయాణికుడికి ఏమని సమాధానం చెప్పాలో తెలియక కార్మికులు సతమతం అవుతున్నారు. బస్సు సర్వీసులను నిలిపి వేయడంతో ప్రజలు ఆటోలో ఎక్కుతున్నారు. ఐదుగురు ఎక్కాల్సిన ఆటోలో 10 నుంచి 15 మంది ఎక్కుతున్నారు. దీనివల్ల ఏదైనా ప్రమాదం జరిగితే భారీగా ప్రాణనష్టం జరుగుతుంది.

గతంలో ఇలా ఉండేది కాదు : ఓఆర్ శాతం తక్కువ వస్తుందనే కారణంతో బస్సు సర్వీసులను రద్దు చేయడమనేది గతంలో ఎన్నడూ జరగలేదు. ఇప్పుడే అధికారులు కొత్త కొత్త విధానాలు అవలంబిస్తున్నారు. బస్సు సర్వీసులను రద్దు చేయడం వల్ల ప్రయాణికులు ఆర్టీసీకి దూరమవుతున్నారు. తద్వారా ప్రైవేటు వాహనాల పట్ల మొగ్గు చూపుతున్నారు. బస్సు సర్వీసులను రద్దు చేస్తే కార్మికుల సంఖ్య కూడా తగ్గుతుంది. కొత్త నియామకాలు ఉండవు. అధికారులు బస్సు సర్వీసుల విషయంలో మరో సారి ఆలోచించాల్సి ఉంది. ప్రస్తుతం ప్రైవేటు వాహనాలు బెడద ఎక్కువగా ఉంది. ఇలాంటి తరుణంలో బస్సుల సర్వీసులను నిలిపివేస్తే ఆర్టీసీ మనుగడ ప్రశ్నార్థకమవుతోంది.

ప్రయాణికుల అవసరం మేరకు నడపాలి : ఆర్టీసీ సంస్థ ప్రయాణికులకు అనుగుణంగా బస్సు సర్వీసులను నడపాలి. అలా నడపడం లేదు. ఎప్పుడంటే అప్పుడు సర్వీసులను రద్దు చేస్తున్నారు. దీనివల్ల ప్రయాణికుడికి ఆర్టీసీపై ఉన్న నమ్మకం పోతోంది. తద్వారా ఆదాయానికి గండి పడుతోంది. ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని బస్సులను నడపాలి. ముఖ్యంగా పండగ వేళల్లో ఎక్కువ బస్సులను నడపాలి. బస్సు సర్వీసుల విషయంలో జిల్లా స్థాయి అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలను కిందిస్థాయిలో అమలు పరచడం లేదు.

-ఎన్ఆర్.శేఖర్, జోనల్ కార్యదర్శి, ఈయూ, కడప

డబ్బులు రాని మార్గాల్లో రద్దు చేస్తాం : డబ్బులు రాని మార్గాల్లో అనవసరంగా బస్సులను తిప్పితే సంస్థకు నష్టం వస్తుంది. కనీసం ఇంధన ఖర్చులకైనా డబ్బులు రావాలి. రద్దీ ఉన్న మార్గాల్లో బస్సులను రద్దు చేసిన దాఖలాలు ఎప్పుడూ లేవు. ప్రయాణికుల కోసమే ఆర్టీసీ సంస్థ ఉంది.

- చెంగల్‌రెడ్డి, ఆర్టీసీ ప్రాంతీయ అధికారి, కడప

అక్రమాలకు ఆన్‌'లైన్'

(మొదటిపేజీ తరువాయి) ఐదెకరాల భూమిని మైదుకూరు గ్రామ నివాసికి ఆన్‌లైన్‌లో ఎక్కించేశారు. ఇదంతా కూడా ప్రభుత్వ భూమే. వీరందరికీ రెవెన్యూ అనుమతులేనట్లు తెలుస్తోంది. సర్వే నంబరు 1005లో 4.67 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎలాంటి డీకేటీ పట్టాలు లేకుండా.. అసైన్‌మెంట్ కమిటీ అనుమతి లేకుండానే అదే మండలంలోని వరికుంట గ్రామ వాసి పేరుతో ఆన్‌లైన్ చేశారు. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి రెండెకరాలకు మించి ఇవ్వకూడదు. నిబంధనలను తుంగలో తొక్కి, ఏకంగా 4.67 ఎకరాల భూమిని అప్పనంగా అప్పగిస్తూ ఆన్‌లైన్ చేశారు. సర్వే నంబరు 1006/3లో మూడెకరాలు కొనరాజుపల్లె గ్రామానికి చెందిన వ్యక్తికి, 1011/3లో మూడెకరాలు కొనరాజుపల్లె వాసికి, 1004లో 4.28 ఎకరాలు బద్వేలు వాసికి ఆన్‌లైన్ చేశారు. ఇవన్నీ ప్రభుత్వ భూములే. ఎలాంటి అసైన్‌మెంట్ కమిటీల అనుమతి లేనేలేవు.

ఉదాహరణలివి

◆ అట్లూరు మండలం కైలింగాయపల్లెలో సర్వే నంబరు 931/3, 929/1, 1013/1, 1013/3లో సుమారు 14.94 ఎకరాల భూమి ఉంది. దీన్ని 1976లో స్థానిక ముస్లింలైన సయ్యద్ మహబూబ్ బాషా, సయ్యద్ రహ్మతుల్లా, మహ్మద్ ఫైరోజ్‌లకు కేటాయించారు. 2007లో అప్పటి అధికారులు పట్టాలను రద్దు చేసి అదే మండలానికి చెందిన నలుగురికి ఆ భూమిని కేటాయించారు. దీనిపై బాధితులు హైకోర్టును ఆశ్రయించగా డబ్ల్యూపీ నంబరు 1236/2009లో తహసీల్దారు ఇచ్చిన ఉత్తర్వును రద్దు చేశారు. ఆ మేరకు 2.06.2009లో రెఫరెన్స్ బి/203/2007 ప్రకారం అప్పటి తహసీల్దారు భూమి పొందిన నలుగురికి నోటీసు ఇస్తూ ఆ భూముల్లో కట్టడాలు, ఎలాంటి అభివృద్ధి పనులు చేయకూడదని చేస్తే కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు భావించి మీపై చర్యలు తీసుకుంటామని ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పూర్వపు పట్టాదారులు ఆ ముగ్గురు జిల్లా కలెక్టరుకు పలు పర్యాయాలు వినతిపత్రాలు అందించారు. హైకోర్టు పరిధిలో కేసు ఉన్నందున సంబంధిత అధికారులు ఎలాంటి ఉత్తర్వులు లబ్ధిదారులకు ఇవ్వలేదు. ప్రస్తుత తహసీల్దారు మళ్లీ ఆ నలుగురి పేర్లతో ఆన్‌లైన్ చేశారు.

◆ అట్లూరు మండలంలోని మునక ప్రాంతాలైన గొల్లపల్లె, చెన్నేపల్లె, రంగంపల్లె ముంపు నిర్వాసితులకు కొండూరు గ్రామ పొలంలో సర్వే నంబరు 562/బీ5, బీ6, బీ4 తదితర సర్వేనంబరులో సుమారు 14.76 ఎకరాల పొలాన్ని పునరావాస కాలనీ నిర్మాణం కోసం సంబంధిత ప్రాజెక్టు భూ సేకరణ అధికారులు 2009లో రైతుల నుంచి రూ.14,02,200 చెల్లించి కొనుగోలు చేశారు. రూ.14.76 ఎకరాల భూమిని గొల్లపల్లె, చెన్నేపల్లి, రంగంపల్లె ముంపు నిర్వాసితులకు (బీసీలు, ఓసీలు సుమారు 175 మందికి) అక్కడ పక్కా గృహాలతో కూడిన కాలనీ నిర్మించాలని నిర్ణయించారు. అప్పటి అధికార పార్టీ నాయకులు కొంతమంది ఆ స్థలంలో ఈ మూడు గ్రామాల ప్రజలు రాకతో తన రాజకీయ ప్రాబల్యం తగ్గుతుందనే ఉద్దేశంతో సంబంధిత అధికారులను మభ్యపెట్టి వీరికి స్థలం ఇవ్వకుండా అడ్డుచెబుతూ వచ్చారు. లబ్ధిదారులంతా ఆ భూమిని కేటాయించాలంటూ అటు మండల అధికారుల మొదలుకుని జిల్లా, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు వేడుకుంటున్నా క్షేత్రస్థాయిలోని అధికారులు దాన్ని తొక్కిపెడుతూ వచ్చారు. ప్రస్తుత రెవెన్యూ అధికారి మండల స్థాయి నాయకుడికి అప్పనంగా అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు మండలంలో తీవ్ర చర్చ జరుగుతోంది. దీనిపై బద్వేలు శాసనసభ్యుడు, ఎంపీ సీఎం రమేష్ పునరావాసం కల్పించాలని కలెక్టర్‌ను కూడా పలు దఫాలుగా కోరారు. క్షేత్రస్థాయిలోని అధికారులు కొన్ని లొసుగులను ఆధారం చేసుకుని ముంపు వాసులకు పునరావాసం లేకుండా చేస్తున్నారనే విమర్శలు కూడా లేకపోలేదు. ఆ ప్రాంతానికి చెందిన పలువురు పునరావాస ప్రాంతాల ప్రజలు నిత్యం కలెక్టర్ కార్యాలయంలో పడిగాపులు కాస్తున్నారు. పునరావాస ప్రాంతాల ప్రజల సమస్యలను పట్టించుకోకుండా గుత్తేదారుడికి అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.

మెరుగైన సేవలే లక్ష్యం

నాగరాజుపేట, న్యూస్‌టుడే : మారుతున్న కాలానికి అనుగుణంగా వాహన రంగంలో అత్యాధునిక పద్ధతుల్లో వినియోగదారుకు సేవలు అందించాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కొమ్మా సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని వినాయక కూడలి వద్ద శనివారం కొమ్మా ఆటో గ్యారేజ్‌ను ఆయన తల్లి కొమ్మా అచ్చమ్మ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దనార్జనే ధ్యేయంగా కాకుండా జిల్లాలో ప్రప్రథమంగా ఫోర్ వీలర్ వాహనాలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సేవలు అందిస్తామని తెలిపారు. ఇక్కడ అన్ని కంపెనీల నాలుగు చక్రాల వాహనాలకు సర్వీసు చేయడం జరుగుందని అన్నారు. తమ తల్లి చేతుల మీదుగా ఈ గ్యారేజ్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని కొమ్మా జనార్దన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కొమ్మా రాంపవన్‌రెడ్డి, కొమ్మా ప్రణీత్‌రెడ్డి, కొమ్మా సోమశేఖర్‌రెడ్డి దంపతులు, వైఎస్ఆర్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాంబశివారెడ్డి, అగ్రిగ్రీన్ ఫర్టిలైజర్స్ ఎండీ రామిరెడ్డి, రాగసుధ హాస్పిటల్ అధినేతలు రఘురాం, రాగసుధ, డాక్టర్ చల్లా సూర్యప్రకాష్‌రెడ్డి, డాక్టర్ సింధూరి, గ్లోబల్ కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి, రామసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.



కొమ్మా ఆటోగ్యారేజ్‌ను ప్రారంభిస్తున్న కొమ్మా అచ్చమ్మ

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కడప నేరవార్తలు, చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: కడప జిల్లా చింతకొమ్మదిన్నె మండలంలో విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందాడు. సీకే.దిన్నెమండలానికి చెందిన సిద్దారెడ్డి (40) సమీపంలోని సిమెంటు కుటీర పరిశ్రమంలో పర్యవేక్షకుడిగా పని చేస్తున్నాడు. శనివారం పరిశ్రమకు చెందిన షట్టర్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యాడు. వెంటనే రిమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. సీకే.దిన్నె పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏఎన్ఎల్ కంటే మెరుగైన సేవలందించాలి

ఆర్టీసీ పార్శిల్-కొరియర్ విభాగాన్ని ప్రారంభించిన ఈడీ

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): పార్శిల్ ద్వారా ఆర్టీసీ ఆదాయాన్ని పెంపొందించుకోవాలని కడప ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు రామారావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏఎన్ఎల్ పార్శిల్‌ను రద్దు చేసి దాని స్థానంలో ఆర్టీసీ పార్శిల్-కొరియర్ విధానాన్ని ఏర్పాటు చేశారు. అందులోభాగంగా కడప ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన ఆర్టీసీ పార్శిల్-కొరియర్ విధానాన్ని శనివారం ఈడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో నెలకు కోటి రూపాయలు ఆదాయం వచ్చే విధంగా పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ కార్మికులపై ఈ విధానం ఆధారపడి ఉందన్నారు. ఏఎన్ఎల్ కంటే మెరుగైన సేవలందించాలని కోరారు. ప్రతి వస్తువుకు బీమా సౌకర్యం ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో ఆర్టీసీ పార్శిల్-కొరియర్ సర్వీసును ప్రారంభిస్తామన్నారు. ఎవరైనా ఔత్సాహికులు ఉంటే రూ.5 వేలు డిపాజిట్ చెల్లించి పార్శిల్-కొరియర్ సర్వీసును ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ప్రతి ఒక్క వస్తువుపై కమిషనర్ ఉంటుందన్నారు. బస్సు డ్రైవర్లు,కండక్టర్లు పార్శిల్ వస్తువులను బస్సుల్లో వేసుకుని సురక్షితంగా గమ్యస్థానం చేర్చాలన్నారు. ఆర్టీసీ పార్శిల్ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఆర్టీసీ ఎండీ ఏ ఉద్దేశంతో అయితే ఈ విధానాన్ని ప్రవేశపెట్టారో ఆయన నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ఆర్టీసీ ఉద్యోగిపై ఉందన్నారు. కార్మిక నాయకులు వారి కార్మికులకు ఈ విధానం గురించి చెప్పాలన్నారు. వారి సహాయ సహకారాలు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ పార్శిల్-కొరియర్ మూడు జిల్లాల అధికారి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికారి కృష్ణమూర్తి, డిప్యూటీ సీఎంఈ గోపి, కడప డిపో మేనేజరు గిరిధర్‌రెడ్డి, ఈయూ నాయకులు ఏఆర్.మూర్తితో పాటు పలువురు ఉన్నారు.

పాత్రికేయులపై దాడికి నిరసనగా ధర్నా

కడప, న్యూస్‌టుడే : చెన్నూరులో శుక్రవారం రాత్రి పాత్రికేయులపై కొందరు దాడికి పాల్పడటం దారుణమని, నిందితులందరినీ వెంటనే అరెస్టు చేయాలని జాప్ నాయకులు, పాత్రికేయుల రాష్ట్ర వేతన కమిటీ సభ్యులు సి. రాజారెడ్డి, ఏపీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీనాధ్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. చెన్నూరులోని జాతీయ రహదారిపై శనివారం జరిగిన ఆందోళనలో వారు మాట్లాడుతూ పాత్రికేయులపై ఇటీవల కాలంలో దాడులు పెరిగాయని అన్నారు. విచారిస్తే చెన్నూరు పోలీసులే ప్రోత్సహించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారని, చట్టాల్ని కాపాడాల్సిన వారే ఇలా చేయడం బాధాకరమన్నారు. అనంతరం స్థానిక తహసీల్దారు సత్యానందంకు వినతిపత్రం అందించారు. నచ్చని వార్తలకు ఖండన ఇవ్వాలి కానీ, ఇలా దాడులకు ఉసిగొల్పడం హేయమైన చర్యగా తెలిపారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసు అధికారులు తక్షణం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నిరసన కార్యక్రమంలో కృష్ణయ్య, రంగయ్య, వెంకటేష్, సుబ్బారెడ్డి, కొండారెడ్డి, మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు చీర్ల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

దాడులను ప్రోత్సహించిన పోలీసులు

వినాయక చవితి సందర్భంగా అశ్లీల నృత్యాలు, మద్యం తాగడం చేయరాదు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తు అవగాహన కల్పించారు. చెన్నూరులో ఇవేమీ అమలు కాలేదు. స్థానికులకు పోలీసులే భరోసా ఇచ్చి అమ్మాయిలతో అశ్లీల నృత్యాలు చేయించారు. వారే స్వయంగా చూసి దగ్గరుండి ప్రోత్సహించి నిబంధనలను తుంగలో తొక్కారు. ఇదంతా చెన్నూరు పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే జరిగింది. ఈ విషయాన్ని గమనించి చిత్రీకరించిన పాత్రికేయులపై పోలీసులే దాడులకు కొందరు స్థానిక యువకులను ప్రోత్సహించారు. పాత్రికేయుల ఇళ్లకెళ్లి దాడులు చేసి రక్తం కళ్ల చూశారు. ఈ విషయం తెలిసి పోలీస్ స్టేషన్లో స్వీట్లు పంపకం కూడా జరిగినట్లు సమాచారం.

నిందితులందరినీ అరెస్టు చేస్తాం : డీఎస్పీ మాసుమ్‌బాషా

శుక్రవారం రాత్రి పాత్రికేయులపై దాడి జరిగిన సంఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అరెస్టు చేసి తీరుతామని డీఎస్పీ మాసుమ్‌బాషా శనివారం చెన్నూరు పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. విగ్రహాల ఊరేగింపులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కమిటీలకు తెలిపారు. పాత్రికేయులపై దాడి చేసిన వారిలో ఏడుగురిని అరెస్టు చేశామని, ఇంకా అనేక మంది ఉన్నారని, త్వరలో వారి ఆచూకీ తెలుసుకుని అరెస్టు చేస్తామని తెలిపారు.



జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న విలేకరులు

లక్ష్యసాధనలో అధికార యంత్రాంగం ముందుండాలి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రాథమిక రంగానికి సంబంధించిన అన్ని అంశాల్లో సంబంధిత అధికారులు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బాబూరావు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని దృశ్య మాధ్యమ కేంద్రంలో శనివారం ప్రాథమిక రంగం, సంక్షేమ శాఖలపై జిల్లా ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఏ ఒక్క అంశంలో వెనుకబడినా చెడ్డపేరు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి నిత్యం సంక్షేమ రంగం, ప్రాథమిక రంగాలపై సమీక్ష చేస్తున్న నేపథ్యంలో అందరూ జాగ్రత్తగా గమనించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలిచ్చారు. జేసీ-2 శివప్రసాద్, డీఆర్వో నరసింహారావు, సీపీవోతిప్పేస్వామి, పీడీలు రామచంద్రారెడ్డి, విజయకుమార్, ఎస్ఈలు వెంకటేశ్వర్రావు, శివప్రసాద్‌రెడ్డి, జేడీ ఠాగూర్‌నాయక్ పాల్గొన్నారు.

నేడు మంత్రి సోమిరెడ్డి రాక

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదివారం కడప నగరానికి రానున్నారు. విమానంలో ఉదయం కడప నగరానికి చేరుకుని తెదేపా సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొననున్నారు. అంతేకాకుండా పలు అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో మంత్రి సోమిరెడ్డి పాల్గొంటారు. ఈ మేరకు అధికారులు వివరాలు వెల్లడించారు.





అందరివాడికి

ఆత్మీయ సత్కారం







సచివాలయం వద్ద జరిగిన సత్కార సభలో వెంకయ్యనాయుడుకి ఆశీర్వచనాలు అందిస్తున్న తితిదే వేదపండితులు



విమానాశ్రయంలో వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న కేంద్రమంత్రులు అశోక్‌గజపతిరాజు, సుజనా చౌదరి, సభాపతి కోడెల శివప్రసాదరావు

ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత శనివారం తొలిసారి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన ముప్పవరపు వెంకయ్యనాయుడికి రాజధాని వాసులు ఘనంగా స్వాగతం పలికారు. ఊరూవాడా ఏకమై.. చిన్నాపెద్దా కలిసి వచ్చి.. కరతాళధ్వనులతో ఆయన రాకను వేడుకగా నిర్వహించారు. దారి పొడవునా.. విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. చేతులలోని జాతీయ పతాకాలను ఊపుతూ జేజేలు పలికారు. వెంకయ్య అందరికీ అభివాదం చేస్తూ గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో కలసి ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకు సాగారు.

– ఈనాడు, అమరావతి



గజమాలతో వెంకయ్యకు సత్కారం



గవర్నర్ నరసింహన్, సీఎం చంద్రబాబులతో ఉపరాష్ట్రపతి వెంకయ్య ముచ్చట్లు



మోదీ మాస్క్‌తో అభిమాని





మార్గ పొడవునా విద్యార్థుల స్వాగత హేల



తప్పెట గుళ్ల కళాకారుల ఉత్సాహం



విమానాశ్రయం నుంచి ప్రదర్శనగా వెళుతున్న వెంకయ్య





గన్నవరం నుంచి విజయవాడ వరకు జాతీయపతాక రెపరెపలు

ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం..

ఉప రాష్ట్రపతి ర్యాలీ గన్నవారం విమానాశ్రయం నుంచి ప్రారంభమైంది. పాఠశాల విద్యార్థులు ఉదయం 8గంటలకే రహదారుల పైకి చేరుకున్నారు. క్రమ శిక్షణతో మెలిగి.. రహదారికి పక్కగా వరుసగా నిలబడ్డారు. విమానాశ్రయం వీఐపీ ద్వారం వద్ద నుంచి ప్రారంభించి.. స్వాగత ఏర్పాట్లు అట్టహాసంగా చేశారు. వందలాది కళాకారులు నృత్యాలు, విచిత్ర వేషధారణలు, విన్యాసాలు, ప్రదర్శనలతో ఉపరాష్ట్రపతిని ఆహ్వానించారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళాకారులు పగటి వేషాలు, జానపద, గరగ నృత్యాలు, పులివేషాలు, గిరిజన కొమ్ము నృత్యాలు, తప్పెటగుళ్ళు, డ్రాగన్లతో ప్రదర్శనలను దారి పొడుగునా ఏర్పాటు చేశారు. గ్రామీణ డప్పు వాయిద్య కళాకారులు, కోలాట కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రారంభంలో సెయింట్ జాన్స్ విద్యార్థులు తమ బ్యాండ్‌తో ఆకట్టుకున్నారు. బందరు రోడ్డులో సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థినులు తమ బ్యాండ్‌తో అదరగొట్టారు. ఇలాగే దారిలో విద్యార్థులు ఎక్కడికక్కడ ఉత్సాహంగా స్వాగత వేడుకల్లో పాల్గొన్నారు.

దారి పొడవునా జేజేలు

గన్నవరం విమానాశ్రయం నుంచి ప్రారంభమైన ర్యాలీ నెమ్మదిగా.. సాగుతూ ముందుకెళ్లింది. 23 కిలో మీటర్ల మేర విద్యార్థులు, ప్రజలు, నాయకులు ఉండడంతో అందరినీ పలకరిస్తూ.. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓపెన్‌టాప్ వాహనంలో ముందుకుసాగారు. దీంతో విమానాశ్రయం వద్ద ఉదయం 9.20 నిమిషాలకు ప్రారంభమైన ర్యాలీ.. విజయవాడ ప్రకాశం బ్యారేజీ సమీపంలో ఉన్న శనీశ్వరాలయం వద్దకు చేరుకునే సరికి రెండు గంటలకు పైగా సమయం పట్టింది. జాతీయ రహదారి మీదుగా సాగిన ర్యాలీ రామవరప్పాడు చౌరస్తా, ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం, రమేష్ ఆసుపత్రి మీదుగా బెంజిసర్కిల్‌కు చేరుకుంది. అక్కడి నుంచి బందరు రోడ్డులోనికి ప్రవేశించి.. ఇందిరాగాంధీ స్టేడియం, స్వరాజ్యమైదానం, పోలీస్ కంట్రోల్‌రూం ముందున్న పైవంతెన మీదుగా.. మున్సిపల్ కార్పొరేషన్ ముందునుంచి సాగింది. బెంజిసర్కిల్ వద్ద భారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కత్తి, కర్రసాముతో పాటూ అన్ని రకాల కళాకారులు తమ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. మధ్యలో అక్కడక్కడా వాహనాన్ని ఆపి.. స్థానిక నాయకులు వెంకయ్యనాయుడిని సత్కరించారు. ప్రకాశం బ్యారేజీ వద్ద తెదేపా, భాజపా నాయకులు స్వాగతం పలికారు. అక్కడితో.. ఓపెన్‌టాప్ స్వాగత ర్యాలీ ముగిసింది. అనంతరం వెలగపూడి సచివాలయం చేరుకున్న వెంకయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పౌర సన్మానం చేశారు. కార్యక్రమంలో గవర్నర్ నరసింహన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు , ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఆకట్టుకున్న గిరిజన నృత్యం





ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచిన గిరిజన యువతులు



మత్స్యకారుల వేషధారణలో విద్యార్థులు



బేతాళ నృత్యాల సందడి



బ్యాండ్ బాజారే

సీమ అభివృద్ధి కోరుకునే వారైతే ఉక్కు పరిశ్రమ స్థాపించాలి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమ అభివృద్ధి కోరుకునే వారైతే కడపలో ఉక్కు పరిశ్రమ స్థాపించాలని వివేకానంద డిస్టెన్స్ ఎడ్యుకేషన్ కరస్పాండెంట్ సంగరయ్య అన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కోటిరెడ్డి కూడలిలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు శనివారానికి 51వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం రాయలసీమ నిర్లక్ష్యానికి, వెనుకబాటుకు గురవుతూనే ఉందన్నారు. సీమ నుంచే ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు అయ్యారని, అయినా ఈ ప్రాంతంను పట్టించుకోలేదని విమర్శించారు. రతనాల సీమగా వెలుగొందిన రాయలసీమలో నేడు రాళ్లు ఏరుకోవాల్సిన పరిస్థితిని పాలకులు కల్పించారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సీమవాసులను కేవలం ఓటు బ్యాంకుగానే చూడకుండా, అభివృద్ధి ఫలాలను కూడా అందించాలని అన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మగ్బూల్‌బాషా, శేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న సింగరయ్య

గుర్తుతెలియని వృద్ధుడు మృతి



మృతి చెందిన వృద్ధుడు

జీవీసత్రం(మైదుకూరు), న్యూస్‌టుడే : మైదుకూరు మండలం జీవీసత్రం ఉన్నత పాఠశాల వెనుకభాగంలోని తెలుగుగంగ కాల్వ వద్ద శనివారం గుర్తుతెలియని వృద్ధుడు విషద్రావణం సేవించి మృతి చెందాడు. దాదాపు 60ఏళ్ల వయసు కలిగిన వృద్ధుడు తెల్లచొక్కా, తెల్లపంచె ధరించి ఉన్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలం చేరుకుని మృతదేహన్ని పరిశీలించారు. వృద్ధుడిని గుర్తించిన వారు సమాచారం ఇవ్వాలని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసాప్బ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్స్డ్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360^0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది? సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: **ప్రసన్న గణపతి సిదూ దేవాలయం, ఓమాహ, అమెరికా,** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^0, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం,** 01-00 ఈటీవీ 360^0, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360^0, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి,** 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: **అఆ, మధ్యాహ్నం:** 12-00 ఈవెంట్ – **అప్సరా అవార్డ్స్ రిపీట్,** 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

మా — **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — **ఉదయం:** 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO — **ఉదయం:** 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **మధ్యాహ్నం:**01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, **సాయంత్రం:** 05-08 సూసైడ్ స్క్వాడ్, **రాత్రి:** 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

STAR MOVIES — **ఉదయం:** 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడ్‌గాస్కర్, **మధ్యాహ్నం:** 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, **సాయంత్రం:**04-50 టామ్ యమ్ గూంగ్ 2, **రాత్రి:**07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB — **ఉదయం:** 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, **మధ్యాహ్నం:** 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, **సాయంత్రం:** 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, **రాత్రి:** 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా — **ఉదయం:** 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, **మధ్యాహ్నం:** 02-31 వివాహ్, **సాయంత్రం:** 06-04 ధమాల్, **రాత్రి:** 09-00 ఫిర్ హేరా ఫేరీ.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు

1. సమగ్ర సస్యరక్షణలో ఎరల ప్రాధాన్యం
2. డ్రమ్‌సీడర్‌తో వరి సాగు - ప్రయోజనాలు
3. పాడిపశువుల పోషణలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు



పచ్చిరొట్ట పైర్లకు ఉండాల్సిన లక్షణాలు: తక్కువ రోజుల్లో పెరిగి ఎక్కువ పచ్చిరొట్టను ఇచ్చేలా ఉండాలి. అన్ని రకాల నేలల్లో త్వరగా పెరిగి, కలుపు పెరుగుదలను అరికట్టేదిగా ఉండాలి. నేలలో కలియదున్నినప్పుడు త్వరగా కుళ్లి భూమిలో కలిసేలా ఉండాలి. పప్పుజాతికి చెందిన పచ్చిరొట్టయితే గాలి లోని నత్రజనిని స్థిరీకరించి నేల సారాన్ని పెంచుతుంది.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పాడి పశువుల్లో ఈసుడు రోగం-నివారణ

బ్రూసెల్లోసిస్ వ్యాధినే ఈసుడు రోగం లేక అకాల ప్రసవం అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధి పశువుల నుండి మనుషులకు కూడా వ్యాప్తి చెందే సాంక్రమిక వ్యాధి. 'బ్రూసెల్లా' అను బాక్టీరియా తక్కువ వాతావరణ ఉష్ణోగ్రత మరియు అపరిశుభ్రమైన పరిస్థితులలో వృద్ధి చెంది ఈ బ్రూసెల్లోసిస్ వ్యాధిని కలిగిస్తుంది. ఈ వ్యాధి పాడి పశువులు, గొర్రెలు, మేకలు పందులలో కూడా సంక్రమించడం ద్వారా పాడి పరిశ్రమ, మాంస పరిశ్రమలు తీవ్రంగా నష్టపోతున్నాయి. మనుషులకు సంబంధించినంత వరకు బ్రూసిల్లోసిస్ వ్యాధి ముఖ్యంగా జంతువులతో వృత్తిపరమైన సంబంధాలు కలిగిన పశువైద్యులు, పశువైద్య సిబ్బంది, జీవాల పెంపకందార్లు, పాడి రైతులు, మాంస పరీక్ష చేసేవారికి, పాలు మరియు మాంస పరిశ్రమలలో పని చేసే కార్మికులకు సంక్రమించే అవకాశం ఉంది. కనుక బ్రూసెల్లోసిస్ వ్యాధి పట్ల తగిన అవగాహన కలిగి నివారణ చర్యలు పాటించాల్సిన అవసరం ఉంది.



వ్యాధి వ్యాప్తి చెందే విధానం: వ్యాధిగ్రస్తమైన పశువుల గర్భకోశం నుండి స్రవించే ద్రవాలు, చీము ద్వారా బాక్టీరియా ఇతర పశువులకు, మనుషులకు వ్యాప్తి చెందుతుంది. బ్యాక్టీరియాతో కలుషితమైన మేత మేయడం, నీరు త్రాగడం వలన, వ్యాధిగ్రస్తమైన మగ పశువు వీర్యాన్ని గర్భధారణకు వినియోగించటం వలన కూడా పశువులు వ్యాధిగ్రస్తమవుతాయి. ఇలా వ్యాధిగ్రస్తమైన పశువుల పాలు, వెన్న, మాంసం ఉత్పత్తుల వినియోగం వలన మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధి బారిన పడతారు.

వ్యాధి లక్షణాలు: చూడి పశువులు 5-9 నెలల చూడి దశల్లో ఈసుకు పోవడం జరుగుతుంది. మాయ వేయకపోవడం, గర్భాశయ సంభంధమైన వ్యాధులు కలగడం జరుగుతుంది. పశువు ఈసుకు పోయిన తర్వాత 10-13 రోజుల వరకు మానం నుండి దుర్వాసనతో కూడిన మట్టు (చిక్కటి ద్రవం) పడుతుంటుంది. పశువులు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో బాధపడతాయి. కీళ్ళవాపులు, నొప్పులు, మగ పశువుల్లో వృషణాల వాపు, వంధ్యత్వానికి గురి కావడం జరుగుతుంది.

★ మనుషులు బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురైనప్పుడు తీవ్రమైన దీర్ఘకాలిక జ్వరంతో పాటు కీళ్ళ వాపులు, నొప్పులతో బాధపడతారు. రాత్రివేళ చెమటలు పట్టడం, దగ్గు, శ్వాస కష్టమవడం గమనించవచ్చు. పురుషులలో వృషణాల వాపు, వంధ్యత్వం సంక్రమించే అవకాశం ఉంది. వ్యాధిగ్రస్త స్త్రీలలో గర్భస్రావం జరుగుతుంది.

నివారణ చర్యలు: 4 నుండి 8 నెలల వయస్సు గల గేదె దూడలన్నింటికీ 'బ్రూసెల్లా' వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. పశువుల పాకలను ముఖ్యంగా చూడి పశువుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. వ్యాధిగ్రస్త పశువును గుర్తించిన వెంటనే మంద నుండి వేరు చేసి పశువైద్యుని సంప్రదించి చికిత్స చేయించాలి. వ్యాధి నయం కాక కోలుకోని పశువులను శాశ్వతంగా మంద నుండి తొలగించాలి. పశువు ఈసుకుని పోయినప్పుడు దాని పిండాన్ని కాల్చివేయాలి. బ్రూసెల్లోసిస్ వ్యాధికి గురి కాకుండా మనుషులకు టీకాలు లేవు. కనుక పశువులలో వ్యాధినివారణ తోనే మనుషులలో వ్యాధిని అరికట్టవచ్చు.

– **కె.బాలబ్రహ్మం,** పశువైద్యులు, చిట్టేడు, నెల్లూరు జిల్లా.

వరి పంటకు జీవన ఎరువులు

జీవన ఎరువులు అనగా భూమిలో సూక్ష్మజీవుల పెరుగుదలకు ఉపయోగపడే హార్మోన్లను సమకూర్చే సూక్ష్మజీవుల సముదాయం. వీటి వాడకం ద్వారా నేలలో సూక్ష్మజీవుల స్థాయి పెంచుకొని, ఎరువులపై ఖర్చు తగ్గించుకోవచ్చు.

నత్రజనిని స్థిరికరించే జీవన ఎరువు అజోస్పైరిల్లమ్: ఈ మధ్యకాలంలో దీని ప్రాముఖ్యత అధికంగా గుర్తించటం జరిగింది. ఈ బాక్టీరియా మొక్క వేర్లు చుట్టూ పెరుగుతూ అవకాశమున్న చోట మొక్కల వేళ్ల లోనికి చొరబడి జీవించటం వలన స్థిరికరించబడిన నత్రజని మొక్కకు నేరుగా అందుతుంది.

★ 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్‌ను 80-100 కిలోల సేంద్రియ ఎరువుతో కలిపి ఒక ఎకరం పొలంలో విత్తనం క్రింద పడేలా వేసుకోవాలి. నాట్లు వేసే సమయంలో 2 కిలోల అజోస్పైరిల్లమ్ కల్చర్ కలిపిన ద్రావణంలో వరి నారును ముంచి నాటుకోవచ్చు. ఎకరాకు 250 నుండి 500 మి.లీ. ద్రవ రూప జీవన ఎరువును 10 కిలోల పశువుల ఎరువుతో కలిపి దమ్ము సమయంలో పొలంలో వేసుకోవాలి.

– **కిల్లి లక్ష్మణ్,** ఏరువాక కేంద్రం, విజయనగరం

EENADU THE WAY CLASSIFIEDS

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592.

BUSINESS OFFER

Excellent Home Business Opportunity become the Country No-1, Children's Abacus Education Company Franchises by Investing Rs. 33K Only, Vedic Maths Complimentary along with this Offer. Ltd. Centers Available. Cont: 9290446775.

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

పేపర్ ప్లేట్, పేపర్ గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టు ద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ఎవరికైన బ్యాంక్ లోన్ సదుపాయం. ✆ 99511 33331, భీమవరం.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం. కుమార్ ఎంటర్‌ప్రైజెస్, Rjy, ✆ 93933 32227, (నో ఛార్జెస్).

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి: ✆ 91339 39828 & 91339 44327.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్ లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్ర యోజన ధర: 299 ✆ 9908703866.

శ్రీ అన్నయ్ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేసై. రోజు 3,000 సంపాదించుకోవచ్చు. అచ్చు మైనము మేము ఇస్తాం. No Charges 09791195576, 09790852975.

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అచ్చు, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

FOR SALE

SALE/LEASE

Full Fledged, Profit Making 50 Bedded Spacious Hospital with Modern Operation Theatres, Special Rooms and Spacious General Wards. Situated in Prime Locality, Kurnool Town, Kurnool (Dist), Andhra Pradesh. Available for Sale/Lease. Interested Parties may send their particulars Box No. 716, C/o. EENADU, Munagalapadu (V), Kurnool (Dt.), Andhra Pradesh.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించ గలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

REAL ESTATE

హయత్‌నగర్ మం॥లో & వనస్థలిపురం నందు ప్లాట్లు కొనబడును. శ్రీదేవిక రియల్ ఎస్టేట్స్, కుంట్లూరుto నాగోల్ రోడ్, హయత్ నగర్. తంగిరాల చంటి. ✆ 9393568043, 9951879117.

FLAT FOR SALE

950 SFt 2 BHK 5th Flr W/F at Built up Circle @ 2,300/ per SFt with Lift/ Car Parking/ Generator & Wood Work. ✆ 7569397533/ 7842473219.

HOUSE FOR SALE

కడప హౌసింగ్‌బోర్డు కాలనీలో డిసెంట్ లొకాలిటీలో 266 గజాలలో MIGH59 ఇల్లు అమ్మబడును. డైరెక్టు సంప్ర॥ 9030718317 / 9493841391.

LAND FOR SALE

Agricultural Land 240/120/or 30 Acres for Sale. 24KM from Gudur, Chennai Highway, Nellore Dist. Clear Title Canal Irrigation. Now Excellent Location. No Labour Problem Good Value For Investment. 9948042212.

PLOT FOR SALE

శ్రీ సత్యా గ్రూప్స్ నందు 50 నెలల సులభ వాయిదాలతో అతి తక్కువ ధరలో విలువైన ప్లాట్లను మీ సొంతం చేసుకోండి. ✆ 9885310367.

విజయవాడ – గుంటూరు మధ్య మంగళగిరి సమీపంలో Sunrise Projects. గేటెడ్ కమ్యూనిటీ విల్లాలు, ప్లాట్లు. AP CRDA, RERA నిబంధనలతో LEPL వారి సౌజన్యంతో. రఫీ. 99661 49858.

అమరావతి – కడప ఎక్స్‌ప్రెస్ హైవే ఆనుకుని పోరుమామిళ్లకు చేరువలో శ్రీగంధం మొక్కలతో కూడిన ఫాంల్యాండ్ ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించండి ✆ 9959117475.

TOLET

WANTED

కంపెనీ ఫ్రాంచేజ్ (ఆరోగ్యపాలు - హట్‌సన్ పెరుగు) కొరకు N.G.O కాలనీలో శ్రీవెంకటేశ్వరస్వామి గుడికి దగ్గరలో 300 sqft గల రూము బాడుగకు కావలెను. ✆ 9676045410 / 9100962805 / 9100411667.

JOBS

Walk In Interview require Marketing Executives to Kdp Dist for Shivaganga Pvc Pipes, IDA Kadapa. Qua: MBA (or) any degree. Sal : 12000/- + TA+Da # 9553122243 / 44.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

HEALTH CARE — A Special Feature on ఆరోగ్యమే మహాభాగ్యం

GENERAL

డా॥మహబూబ్‌భాషా, MS, DNB, FAIS, FAGES. కడుపు నొప్పి, లివర్ అల్సర్ వ్యాధుల స్పెషలిస్ట్. ఎండోస్కోపిక్ - కాలనోస్కోపిక్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్. NTR సర్కిల్, కడప. Ph: 08562-274459.

శ్రీ రమాదేవి హాస్పిటల్ తిరుపతి

APSRTC ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత వైద్యం

కార్మిక రాజ్య బీమా సంస్థ ESI చే గుర్తింపు ESI లబ్ధిదారులకు నగదు రహిత వైద్యం

BSNL ఉద్యోగులకు నగదు రహిత వైద్యం

హెల్త్ ఇన్సూరెన్స్ కలిగిన పాలసీదారులకు నగదు రహిత వైద్య చిత్సలు

EHS పథకం ద్వారా ఫ్రీగా మోకాళ్ళు, తుంటి, కీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయబడును.

ఎముకలు - మెదడు శస్త్రచికిత్సలు

98496 77970

EYE

సప్తగిరి ఐ కేర్ సెంటర్, 746-F, తిరుమల బైపాస్ రోడ్, తిరుపతి. డా॥ పి.ఎ.ఎస్.చలపతిరెడ్డి, M.S. (Opth), కంటి వైద్య నిపుణులచే కంటిపరీక్షల ఆపరేషన్లు మరియు జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుచున్నవారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. వీరు Madurai, Banglore, Chennai, ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌లలో ప్రత్యేక శిక్షణ పొందినారు. గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ ✆ 98490 12366, 0877-2280488. సం॥ వేళలు: సా॥ 3 to 9 P.M.

ENT

డా॥ కలికిరి అశోక్‌రెడ్డి, M.S. (ENT): చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు. శ్రీ సురక్ష హాస్పిటల్, 490 'ఎ', రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి. ✆ 91602 38669.

GYNOCOLOGY

డా॥ ఐ.ఇందిర, M.D., D.G.O. స్త్రీల వైద్య నిపుణులు: సాధారణ కాన్పులు, గర్భిణీ స్త్రీల సమస్యలు, పిల్లలు లేనివారికి ప్రత్యేక చికిత్స. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన, K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 93936 23070.

PLASTIC SURGERY

డా॥ ఎస్.శిరిషా, M.S. (G.S.), M.Ch. (Plastic Surgery) ప్లాస్టిక్, కాస్మటిక్, బర్న్‌కి ఆపరేషన్లు చేయబడును. శిరీషా ప్లాస్టిక్ & కాస్మటిక్ సర్జరి క్లినిక్ ✆ 0877-2227444, 94902 08144.

CARDIOLOGY

డా॥ సి.వెంకటరమణ, M.D., D.M. (కార్డియాలజి), ప్రముఖ గుండె వైద్యనిపుణులు. సంపూర్ణ గుండె చికిత్స, 2D ఇకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, అంజియోగ్రామ్, అంజియో ప్లాస్టి, వెంటిలేటర్ సదుపాయం, 24 గం॥ ఇంటెన్సివ్ కేర్ సదుపాయం, APSPDCL, గవర్నమెంటు ఉద్యోగస్తులకు రీఇంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర॥ వెంకటరమణ హార్ట్ & మెటర్నిటీ హాస్పిటల్, 10-3-206/A3/A, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 94901 09100, 0877-2258183.

CHEST PHYSICIAN

డా॥ గండికోట గురుప్రసాద్, M.D. (చెస్ట్), ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు. శ్రీ సన్‌షైన్ హాస్పిటల్, #18-1-50, (రిలయన్స్ ఫుట్‌ప్రింట్ ప్రక్కన), K.T.రోడ్డు, తిరుపతి. ✆ 0877 2223070, 80999 37397.

S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. డా॥ ఎస్.సుబ్బారావు, M.D. Chest శ్వాసకోశ వ్యాధుల నిపుణులు- వీడియో బ్రాంకోస్కోపి Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. ✆ 0877-2254208, Cell: 94414 86168.

డా॥ ఎస్.సూర్యప్రకాష్
DNB, DTCD, FCCP
ఊపిరితిత్తులు, ఆస్తమా, నెమ్ము స్పెషలిస్ట్
రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు.
సూర్య మల్టీస్పెషాలిటీ & ఎమర్జెన్సీ హాస్పిటల్
10-13-516, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2280567

ఈనాడు క్లాసిఫైడ్స్
KDP: 9989997626
KDP: 8008513011
PDTR: 8008597620

NUERO

Dr. T.M.NAGESH, M.D. D.M. (Neuro) 24 Hrs. స్ట్రోక్ కేర్ సెంటర్, న్యూరో ఎమర్జెన్సీ, ఐ.సి.యు., పక్షవాతం, మూర్ఛ, తలనొప్పి, వెన్నునొప్పి వంటి సమస్యలకై APSPDCL, గవర్నమెంట్ ఉద్యోగస్తులకు రీఎంబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. సం॥ పద్మావతి మల్టీ స్పెషాలిటీ క్లినిక్, పాత మెటర్నిటీ హాస్పిటల్ రోడ్, తిరుపతి. ✆ 0877 2230331, 2231599.

డా॥ మహేశ్వర్‌రెడ్డి, న్యూరోసర్జన్ గారిచే NTR వైద్యసేవ ఆరోగ్యశ్రీ EHS సౌకర్యముగల పేషెంట్లకు తలలో, మెదడులో గడ్డలకు Brain Tumour, తలలో నీరు Hydrocephalus కు నారాయణాద్రి హాస్పిటల్, తిరుపతి నందు ఉచితంగా ఆపరేషన్ చేయబడును. ✆ 90008 74270.

JOINT REPLACEMENT

డా॥ వి.సునందకుమార్‌రెడ్డి, M.S. Ortho గారిచే EHS, APSPDCL, ESI మరియు ఇతర CGHS సౌకర్యము గల ఉద్యోగస్తులకు, పెన్షనర్లకు, వారి కుటుంబసభ్యులకు అత్యాధునిక పరికరమును ఉపయోగిస్తూ కీళ్ళమార్పిడి ఆపరేషన్లు ఇప్పుడు నారాయణాద్రి హాస్పిటల్ నందు ఉచితంగా చేయబడును. ✆ 77998 10108.

JOBS (continued)

Wanted Teachers for Primary English, Maths, Social, Contact Andhra Public School, Narasaraopet, Guntur Dist (A.P) Ph: 81427 77617, 81427 77618.

ప్రముఖ MNC కంపెనీ నందు పనిచేయుటకు M/F కావలెను. వయస్సు 18 yrs above. అపరిమితమైన జీతం. ✆ 8465859399, 9703105524.

హోటల్ మేనక A/c, రాజంపేట నందు పనిచేయుటకు సప్లయర్స్, క్యాప్టెన్స్, వెజ్ & నాన్‌వెజ్ మాస్టర్లు కావలెను. జీతం: 6000/- నుండి 8000/- వరకు ఇవ్వబడును. Cont: 9848170800.

మీ జిల్లాలోని కంపెనీలో జాబ్ చేయుటకు సూ॥వైజర్స్, టీంలీడర్స్ కం॥ ఆపరేటర్స్, సె॥గార్డ్స్, రిసెప్షనిస్టు, టెలికాలర్స్ కావలెను. జీ: 13,000 + OT రూం + మీల్స్ ఫ్రీ. ✆ 9550193895.

Govt Bank IDBI భాగస్వామ్యం గల జీవిత భీమా కంపెనీకి అడ్వైసర్స్ కావలెను. Age 23 - 65 వరకు ✆ 9959475364, 9959254460.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్/ డిగ్రీ. జీ: 18,000 ✆ 96764 52995/ 9553308421.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాలస్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజకవర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP:8639000084/ 7993704937/ TS: 8142322214/ 53.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

S.Mart సూపర్ మార్కెట్ కడప నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను. Cotact no : 8500856677.

కడప పట్టణంలో స్టూడెంట్ జిరాక్స్ సెంటర్‌లో పని చేయుటకు పది ఆపై చదివిన వారు వెంటనే కావలెను. ✆ 9494449888, 9966623724.

MARKETING / SALES

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143.

FACULTY / TEACHERS

Wanted Teacher for International School to teach LKG & UKG in Proddutur. Contact No 9000432367, 7019539789.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325.

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988.

Singapore & Malaysia @ 49,999/- Dubai & Abudhabi @ 49,999/- Bangkok, Pattaya & Phuket @ 39,999/- Kakani Holidays P.Ltd. ✆ 97016 95555.

శ్రీలంక రామాయణ యాత్ర & శాంకరీదేవితో @ 33,999/- శోభన, ద్వారక, ఉజ్జయిని & ఓంకాళేశ్వరితో @ 14,999/- కాకాని హాలిడేస్ ప్రై॥ లిమిటెడ్. ✆ 91779 42424.

మంటగలిసిన మాతృత్వం / 5 నెలల పాపను చంపేసిన తల్లి

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మాతృత్వం మహిళలకు ప్రకృతిప్రసాదించిన వరం. ఎందరో మహిళలు మాతృత్వానికి దూరమై ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. నవ మాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన తల్లే కూతురి ఊపిరిని చేజేతులా తీసిన ఘటన ప్రొద్దుటూరులో వెలుగు చూసింది. పట్టణంలోని అమృతానగర్‌కు చెందిన గైబూసా పాత టైర్లు విక్రయించే దుకాణంలో రోజువారీ కూలీ పనులకు వెళుతున్నారు. ఇతనికి భార్య ఫాతిమా, రిజ్వాన్ (5), రీహాన్ (4) అనే ఇద్దరు బాలురున్నారు. రోఖియా ఆడశిశువుకు ఫాతిమా ఐదునెలల క్రితం జన్మనిచ్చారు. పుట్టుకతోనే శిశువు తల పెద్దదిగా ఉంది. దీంతో వైద్యులకు చూపించగా శిశువు మెదడులో నీరు చేరినందునే తలభాగం రోజురోజుకు పెద్దదయ్యే అవకాశం ఉందని తేల్చిచెప్పారు. వైద్యులు, బంధువుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించాలని నిర్ణయించుకున్నారు. ఈనేపథ్యంలో ఫాతిమా ఈనెల 25వతేదీన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్లాస్టిక్ తొట్టెలో కూతురును పడుకోబెట్టి నిండుగా నీళ్లు పోసి ఆపై మరో తొట్టెను పెట్టారు. తన కూతురును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం తన ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఎంతమంది పిల్లలని అడిగి వెళ్లారని వారే ఎత్తుకెళ్లి ఉండవచ్చని పోలీసులను నమ్మించారు. ఆపై తమ విచారణలో తానే శిశువును హతమార్చినట్లు ఫాతిమా ఒప్పుకున్నారని గ్రామీణ సి.ఐ. ఓబులేసు తెలిపారు. నీళ్లలో ఊపిరాడక చిన్నారి మృతిచెందారని చెప్పారు. శనివారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఆర్థిక ఇబ్బందులతోనే పోషించలేక భర్తకు తెలియకుండానే తల్లే కూతురుని చంపేశారని చెప్పారు.



మృతి చెందిన రోఖియా

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

ప్రతిభ

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

వృక్షశాస్త్రం

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్క స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు — మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్షశాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net

Award, Reward మధ్య తేడా..?



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja


Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..

www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని
ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!





విదేశం... విశేషం!

దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహాసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్
జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలా లంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలొకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?

ఎందుకు? ఏమిటి? ఎలా?

జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారిపోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.

- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

చిలిపి ప్రశ్న

తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం

మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!



టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట

అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు

అక్షరాలా బొమ్మ



జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

బియ్యం అక్రమ తరలింపుపై కలెక్టర్ ఆగ్రహం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రొద్దుటూరుతోపాటు వివిధ ప్రాంతాల నుంచి చౌక బియ్యం అక్రమంగా కర్ణాటకకు తరలి వెళ్తున్నా సంబంధిత అధికారులు ఏమి చేస్తున్నారంటూ జిల్లా కలెక్టర్ బాబురావునాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'చౌక బియ్యం-కర్ణాటక బాట' అనే శీర్షిక కింద 'ఈనాడు' ఈనెల 25వతేదీన కథనాన్ని ప్రచురించింది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టరు పౌరసరఫరాల శాఖాధికారులపై ఆయన శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం అక్రమంగా తరలి వెళ్తున్నా విచారణ చేయకుండా ఏమి చేస్తున్నారంటూ కలెక్టరు అధికారులపై ఆగ్రహం వ్యక్తపరిచారు. శనివారం కడపలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్‌సెల్ కార్యక్రమంలో సంబంధిత అధికారి అయిన డీఎస్‌వోతో కలెక్టర్ మాట్లాడారు. విచారణను వేగవంతం చేసి సోమవారంలోగా తనకు నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఇలాగైతే తానే రంగంలోకి దిగితే చర్యలు వేరుగా ఉంటాయని కలెక్టరు అధికారులను హెచ్చరించారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

చాపాడు, న్యూస్‌టుడే: మైదుకూరు-ప్రొద్దుటూరు రహదారిలోని అల్లాడుపల్లె దేవళాలు క్రాసురోడ్డు వద్ద జరిగిన ప్రమాదంలో లక్ష్మిపేటకు చెందిన భూమిరెడ్డి బాలిరెడ్డి(59) మృతిచెందారు. శనివారం ఉదయం బాలిరెడ్డి ద్విచక్రవాహనంపై ప్రొద్దుటూరు పట్టణానికి వెళ్తుండగా వెనుకవైపు నుంచి వేగంగా వస్తున్న కారు ఢీకొంది. ప్రమాదంలో తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య దస్తగిరమ్మ, కుటుంబ సభ్యులు ఘటనాస్థలానికి చేరుకుని బోరున విలపించారు. శవపరీక్ష నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును స్వాధీనం చేసుకుని ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వారిదిగా గుర్తించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఘటనాస్థలంలో మృతిచెందిన బాలిరెడ్డి






మృతుడు సునీల్.. కృష్ణతేజ.. గాయపడిన వారు.. నుజ్జు నుజ్జు అయిన కారు

ఇద్దరిని బలికొన్న నిద్రమత్తు

లారీని ఢీకొన్న కారు ★ పూజారిని దించేందుకు వెళ్తూ తిరిగిరాని లోకాలకు

వల్లూరు, న్యూస్‌టుడే : కడప - తాడిపత్రి ప్రధాన రహదారి వల్లూరు మండలం తోల్లగంగన్నపల్లె సమీపంలో లారీని కారు ఢీకొన్న సంఘటనలో కడప నగరం బెల్లం మండీ వీధికి చెందిన సునీల్(38), నందలూరుకు చెందిన పూజారి కృష్ణతేజ (25) అక్కిడికక్కడే మృతిచెందారు. ఆళ్లగడ్డకు చెందిన పూజారి దంపతులు రాధాకృష్ణ, రామలక్షుమ్మలు తీవ్ర రక్తగాయాలతో ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ప్రమాదం జరగడానికి కేవలం నిద్రమత్తే కారణంగా పోలీసుల ప్రాథమిక నిర్ధరణకు వచ్చారు. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి మృతుడి స్నేహితులు తెలిపిన వివరాల మేరకు.. బెల్లంమండీ వీధికి చెందిన సునీల్ పసుపు వ్యాపారి. అదేవీధిలో వినాయక చవితి సందర్భంగా నెలకొల్పిన వినాయక ప్రతిమ వద్ద సునీల్, స్నేహితులు శుక్రవారం పండగ సందర్భంగా చవితి పందిరి వద్ద వివిద కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి పూర్తిగా జాగారం చేశారు. శనివారం ఉదయం విఘ్నేశ్వరస్వామి ప్రతిమ వద్ద పూజలు హోమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన కృష్ణతేజ, రాధాకృష్ణ దంపతులను యర్రగుంట మండలం చిలంకూరు గ్రామంలో వారి బంధువుల ఇంటిలో దింపేందుకు సునీల్ తన సొంత కారులో బయలుదేరారు. సునీల్ వాహనం నడుపుతుండగా కృష్ణతేజ ముందుసీట్లలో కూర్చొన్నారు. వెనుక సీటులో రాధాకృష్ణ తన భార్య రామలక్షుమ్మ కూర్చొన్నారు. తోల్లగంగన్నపల్లె సమీపంలో ద్విచక్రవాహనాన్ని దాటుకొని వెళ్లేక్రమంలో అదుపు తప్పిన కారు ఎదురుగా వస్తున్న లారీని వేగంగా ఢీకొంది. కారు ఢీకొట్టిన వేగానికి ఆయిల్ చెక్కలోడుతో ఉన్న లారీ రెండు అడుగులు వెనిక్కి జరిగింది. సంఘటనలో కారు ముందు భాగం లారీ కిందికి చొచ్చుకువెళ్లింది. దీంతో తలకు తీవ్రమైన గాయాలలో సునీల్, కృష్ణతేజ కారులోనే కూరుకుపోయి అక్కిడికక్కడే మృతి చెందారు. వెనుక సీటులో ఉన్న దంపతులు రాధాకృష్ణ రామలక్షుమ్మలు తీవ్రరక్తగాయాలపాలై త్రుటిలో మృత్యువు నుంచి బయటపడ్డారు. గునపాలను ఉపయోగించి కారు డోర్లు తెరిచి క్షతగాత్రులను 108లో రిమ్స్‌కు తరలించారు. కుమారుడు సునీల్ మృతదేహాన్ని చూసి తండ్రి వెంకటసుబ్బయ్య స్పృహ కోల్పోయారు. ఎస్ఐ భాస్కర్‌రెడ్డి సిబ్బంది సహాయక చర్యలు చేపట్టి ట్రాఫిక్‌ను నియంత్రించారు.

నిద్రమత్తే బలికొంది : శుక్రవారం చవితి పందిరి వద్ద తెల్లవారుదులూ జాగారం చేసిన సునీల్ శనివారం ఉదయం నిద్రపోకుండా వినాయక విగ్రహం వద్ద వివిద కార్యక్రమాలను నిర్వహించారు. మధ్యాహ్నం వరకూ నిర్వహించిన హోమాలు పూజలలో సహాయాన్ని అందించారు. అలాగే కారును నడుపుతూ నిద్ర మత్తు కారణంగా ప్రమాదానికి గురయ్యారు. లారీని స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు.

రూ.39 లక్షలతో ప్రమాద నివారణ చర్యలు

- ❖ 86 సేవల్లో.. 70 సేవలు ఆన్‌లైన్
- ❖ ఈ నెలాఖరుకల్లా ఆన్‌లైన్ డ్రైవింగ్ లైసెన్స్
- ❖ మద్యం కేసులు నమోదులో కడప జిల్లా మొదటి స్థానం
- ❖ నాలుగు నెలల్లో 23,948 మంది ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు
- ❖ విలేకరుల సమావేశంలో డీటీసీ బసిరెడ్డి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప నుంచి జిల్లా సరిహద్దు కుక్కలదొడ్డి వరకు ఉన్న జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా తక్షణం నివారణ చర్యలు చేపట్టేందుకు రూ.39 లక్షలతో పనులు ప్రారంభిస్తున్నారని జిల్లా రవాణాశాధికారి బసిరెడ్డి అన్నారు. కడప శివారులోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రవాణాశాఖలో ఆన్‌లైన్ సేవలు చాలా వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. రవాణాశాఖ ద్వారా ప్రజలకు 86 రకాల సేవలను అందిస్తున్నామని చెప్పారు. అందులో 70 వరకు ఆన్‌లైన్ ద్వారా చేస్తున్నామని, మిగిలినవి ఈ నెలాఖరుకల్లా పూర్తవుతాయని తెలిపారు.. ఏపీఆర్‌టీఏ. ఈప్రగతి. వోఆర్‌జీ అనే వైబ్‌సైట్‌లోకి వెళ్తే మనకు కావాల్సిన పనులు చేసుకోవచ్చునని చెప్పారు. కడప నుంచి కుక్కలదొడ్డి వరకు సుమారు 110 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. రోడ్డు వెంబడి ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 110 కిలోమీటర్ల దూరంలో 45 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించామన్నారు. ఎక్కడైతే మూడు కంటే ఎక్కువ మంది చనిపోయి ఉంటారో అక్కడ అతి పెద్ద ఇనుప చువ్వతో తయారు చేసిన బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. రోడ్డుకిరువైపులా ఉన్న ముళ్ల పొదలను తొలగిస్తున్నామని చెప్పారు. కూడళ్లు వస్తే అక్కడ చిన్నపాటి వేగ నియంత్రికలను ఏర్పాటు చేస్తున్నామని, దీని వల్ల వాహనదారులు, డ్రైవర్లు అప్రమత్తమవుతారని పేర్కొన్నారు. కడప నుంచి కుక్కలదొడ్డి వరకు 2015లో 137 ప్రమాదాలు జరిగితే 84 మంది చనిపోగా, 191 మంది గాయపడ్డారన్నారు. 2016లో 178 ప్రమాదాలు, 99 మంది మృతి చెందగా, 294 మంది గాయపడ్డారని 2017 జులై వరకు 108 ప్రమాదాలు, 36 మంది మృతులు, 159 మంది గాయపడ్డారని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై అత్యధికంగా రాష్ట్రంలో ఏ జిల్లాలో చేయని విధంగా కడప జిల్లాలో ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 876 కేసులు నమోదు చేశామన్నారు. వీరిలో 137 మందికి జైలు శిక్ష విధించగా, మిగిలిన వారందరికీ కోర్టు అపరాధరుసుం విధించిందన్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేని 146 మందిపై కేసులు నమోదు చేయగా వారందరు. నాలుగు నెలల కాలంలో జిల్లా వ్యాప్తంగా 23,948 మంది ఎల్ఎల్ఆర్‌కు దరఖాస్తు చేసుకోగా వారిలో 12,152 మంది పాసయ్యారు. 10,909 మంది ఫెయిలయ్యారు.



మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారి బసిరెడ్డి

డ్రైవింగ్ పరీక్ష కోసం బారులుతీరిన వాహనదారులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప జిల్లా రవాణా శాఖ కార్యాలయం వద్ద శనివారం వాహనదారులు డ్రైవింగ్ పరీక్ష కోసం బారులు తీరారు. శుక్రవారం సెలవు రావడంతో ఒక్కసారిగా వాహనదారులు పరీక్ష కోసం వచ్చారు. పైగా అటు పోలీసు, ఇటు రవాణాశాఖ అధికారుల దాడులు ఎక్కువ కావడంతో వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా దొరికితే జరిమానాలు విధించడం లేదు. ఏకంగా కోర్టుకు బదలాయిస్తున్నారు. కోర్టు వారు అపరాధ రుసుం విధిస్తున్నారు. అప్పటి వరకు వాహనం రవాణాశాఖ ఆధీనంలో ఉంటుంది. కోర్టులో అపరాధ రుసుం చెల్లించిన తరువాత రవాణాశాఖ అధికారులు మరోసారి దస్త్రాలను పరిశీలిస్తారు. పొగ, బీమా పత్రాలు లేకుంటే వారు కూడా జరిమానా విధిస్తారు. బీమా పత్రం లేకుంటే వెయ్యి రూపాయలు విధిస్తారు. తిరిగి వాహనం మన చేతికి వచ్చేందుకు కనీసం నాలుగైదు రోజుల సమయం పడుతోంది. దీంతో వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు కోసం పరుగులు తీస్తున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువ మంది ఉన్నారు. నాలుగు నెలల కాలంలో ఎల్ఎల్ఆర్ కోసం 23,948 మంది దరఖాస్తు చేసుకున్నారంటే పరిస్థితి తెలుస్తోంది. ఎంత మంది డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడుపుతున్నారనేది అర్థమవుతోంది.



డ్రైవింగ్ పరీక్ష కోసం వచ్చిన వాహనదారులు

పొలతలలో వినాయక చవితి ఉత్సవాలు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పొలతల శైవక్షేత్రంలో వినాయక చవితి పండగ సందర్భంగా శుక్రవారం ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. శ్రీమల్లేశ్వరస్వామి సన్నిధిలో వెలసిన విఘ్నేశ్వరునికి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లేశ్వరస్వామి ఆలయంలో మట్టితో తయారు చేసిన గణనాథుని విగ్రహం ఏర్పాటు చేసి పూజలు చేశారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ శంకర్‌రెడ్డి, ఆలయ ఈవో ఎం. కృష్ణానాయక్, ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు గణేష్ నిమజ్జం : పొలతల శైవక్షేత్రంలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో వినాయక చవితి పర్వదినంన శుక్రవారం కొలువైన గణనాథునికి మూడు రోజుల పూజ అనంతరం ఆదివారం సమీపంలోని కోనేటిలో నిమజ్జం చేయనున్నట్లు ఆలయ ఈవో ఎం. కృష్ణానాయక్ తెలిపారు.



మట్టి గణపతిని తీసుకోస్తున్న ఛైర్మన్, ఈవో, ఆలయ అర్చకులు తదితరులు

దెబ్బతిన్న వంతెనలు

★ పొంచి ఉన్న ప్రమాదాలు ★ నిలిచిపోయిన రాకపోకలు

చాపాడు, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం 126మి.మీ వర్షపాతం నమోదైంది. గోడేరు, గుండ్లవంకలో, కుందూనది వరద ప్రవాహం పెరిగి రహదారులు కొట్టుకుపోయాయి. చాపాడు నుంచి కమలాపురం వెళ్లే రహదారిలో గుండ్లవంకపై లోలెవెల్ వంతెన గతేడాది కొట్టుకుపోయింది. ఆర్అండ్‌బీ అధికారులు తాత్కాలికంగా సిమెంటు పైపులు వేసి రహదారిని పునరుద్ధరించారు. గురువారం రాత్రి పడిన వర్షానికి మట్టి కొట్టుకుపోయి మళ్లీ పైపులు మిగిలాయి. ప్రొద్దుటూరు నుంచి వెదురూరుకు వెళ్లే ఆర్టీసీ బస్సు రాకపోకలు శుక్రవారం నుంచి నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో రాజువారిపేట, నక్కలదిన్నె, అనంతపురం, తిప్పిరెడ్డిపల్లె, వి.రాజుపాళెం, వెదురూరు, గంగవరం తదితర గ్రామాలున్నాయి. తిప్పిరెడ్డిపల్లె వంకపై లోలెవెల్ వంతెన మునిగి శిథిలావస్థకు చేరింది.


★ టి.ఓబాయపల్లె నుంచి రేపల్లెకు వెళ్లే దారిలో పెద్దవంకపై వంతెన గతేడాది కాస్త దెబ్బతింది. ప్రస్తుతం గోడ తొలగిపోయి పైకప్పు పూర్తిగా లొట్టపడింది. ఎప్పుడో పూర్వం వేసిన వంతెన అడుగులోతుకు కుంగిపోయింది. ఇరుపక్కల ప్రమాదకరంగా మారింది. ఇది పంచాయతీరాజ్ పరిధిలో ఉండగా కనీసం మరమ్మతులకు కూడా నోచుకోలేదు.

★ గుంతచీపాడుకు వెళ్లే దారిలో గోడేరు వంకపై పైకప్పు కొట్టుకుపోయింది. దీనికి ఇరువైపులా రక్షణగోడ లేదు. మూడేళ్ల క్రితం ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న 10 మంది మహిళా కూలీలకు తీవ్రగాయాలపాలైన విషయం తెలిసిందే. ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. నదీ పరివాహక ప్రాంతంలో వ్యవసాయ పనులు చేసుకునే రైతులు చాలా అవస్థలు ఎదుర్కొంటున్నారు.

★ సీతారామపురం కుందూనదిపై బ్రిటీష్ వారి కాలంలో నిర్మించిన లోలెవెల్ బ్రిడ్జి మూడేళ్ల క్రితం దెబ్బతింది. స్పందించిన అధికారులు మరమ్మతులకు రూ.60 లక్షలు మంజూరు చేశారు. దెబ్బతిన్నచోట నూతనంగా రెండు పిల్లర్లు నిర్మించి శ్లాబు వేశారు. వంతెన మొత్తం పైకప్పు సిమెంటుతో పూతలు వేశారు. శుక్రవారం ఉదయానికి పూతలు లేయిపోయాయి. దీంతో వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ మార్గంలో మైదుకూరు డిపో నుంచి ప్రొద్దుటూరుకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులు తిప్పడం లేదు. గ్రామీణ ప్రాంత ప్రజలు పట్టణాలకు వెళ్లాలంటే అసౌకర్యానికి గురవుతున్నారు.

★ రెండు రోజుల్లో మరమ్మతులు చేస్తాం : దెబ్బతిన్న రహదారులను శనివారం మా శాఖ ఈఈ సురేంద్రరావుతో కలిసి పరిశీలించాం. తాత్కాలికంగా కాంక్రీటు గోడ కట్టి రోడ్డు వేస్తాం. రెండు రోజుల్లో రాకపోకలకు అంతరాయం లేకుండా చేస్తాం. శాశ్వతంగా వంతెన కట్టాలంటే రూ.కోటి ఖర్చు అవుతుంది. కుందూనది పాత వంతనకు మరమ్మతులు చేస్తాం.

- సుబ్బరాయుడు, డీఈ, రోడ్లు మరియు భవనాల శాఖ




చాపాడు-కమలాపురం వెళ్లే దారిలో తేలిన పైపులు.. గుంతచీపాడు వంతెనపై లేచిపోయిన పైకప్పు